ఈ వారము
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
చదివినారా?

# ఆంధ్రపత్రిక

అమృతాంజనము

The Andhra Patrika - Madras సంపుటం 46. సంచిక 2 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO గురువారం 2-4-1959 Reg. No. M. 1118 6 పుటలు 7 నయాపైసలు

319758

# పల్లెలపై అదనపు పన్నులద్వారా మరో రు 100 కోట్లు సేకరణ

## స్వాతంత్ర్య ప్రకటనే టిబెట్‌లో కల్లోలానికి కారణం

### మాజీ ప్రధాని ఖంగ్యా వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 31 :— 1954 లో చైనాతో చేసుకున్న ఒప్పందాన్ని టిబెట్టు రద్దుచేసి వేయడమేగాక, మార్చి 12 న స్వాతంత్ర్యాన్ని గూడా ప్రకటించిందని టిబెట్టు మాజీ ప్రధాని శ్రీ లుఖాంగ్యా నేడు ఇక్కడ తెలియజేశారు.

ఈ స్వతంత్ర ప్రకటన ప్రచురించిన టిబెట్టు మంత్రివర్గంలో అందరు సభ్యులు సంతకాలుచేశారనిగూడా ఆయన అన్నారు.

"ఈ ప్రకటనను మేము చైనాకారికి ఇవ్వజాలికి వెళ్లాము. అప్పుడు వారు కాల్పుల ప్రారంభించారు అదే పోరాటానికి మొదలు" అనిగూడా శ్రీ ఖంగ్యా విల్లడించేశారు.

ఈ ప్రకటనమీద దలైలామాగూడా సంతకంచేశారా అని అడిగ్గా, ఆ సంగతి తనకు కూడా తెలియదని శ్రీ ఖాంగ్యా సమాధానమిచ్చారు. "అయితే ఆమహాను భావుని అనుమతి లేకుండా ఏమీజరగదు ఆ ప్రకటన అంటూ తయారుకావడం, ప్రకటితంకావడం అంటే, దలైలామా గారుగూడా దాన్ని ఆమోదించారనే అంతా అర్థంచేసుకోవలసి వుంటుంది" అన్నారు.

ఇప్పుడు టిబెట్టులో పీర్పడిన సంక్షోభాలూ ప్రభుత్వాన్ని ప్రజలు ఆమోదించరని, టిబెట్టు యొక్క విధి, ఆధ్యాత్మిక, అధిపతి ఒక దలైలామాయేనని, దలైలామా ఎక్కడవుంటే, టిబెట్టు ప్రభుత్వం అక్కడే వుంటుందనిగూడా శ్రీ ఖాంగ్యా తెలియజేశారు.

దలైలామాకు జబ్బుగా వున్నట్లు వార్తలు వస్తున్నాయి మీరేమంటారు అని అడ్గగా, ఆ వార్తలను తాను విశ్వసించడంలేదని, అయితే కొన్నిరోజులుగా ఖిల్లీలో వుంటున్నందువల్ల ఈ విషయాన్నిగూర్చి తాను గట్టిగాఏమీ చెప్పలేకపోయినా, దలైలామాకు ఏ నీ అనే మాటను తాను నమ్మనని ఆయన అన్నారు. ఇంకో 5, 6 రోజులలో దలైలామా ఎక్కడవున్నదీ చెప్పగలనని గూడా ఆయన తెలియజేశారు

టిబెట్టులో ప్రారంభమైన తగాదా గూర్చి వివరిస్తూ శ్రీ ఖాంగ్యా ఇల్లా అన్నారు : 1954లో చైనా టిబెట్టుల

(5 వ పేజీ చూడుడు)

## సెలక్టు కమిటీ పర్యటన రద్దు

హైదరాబాదు, ఏప్రిల్ 1: రిజిస్ట్రేషన్ మంత్రి, సెలెక్టు కమిటీ కార్యదర్శి శ్రీ కోటా సంకర్ట్రావు గారి మరణంవల్ల ఆంధ్రప్రదేశ్ భూపరిమితి గరిష్ట పరిమితి నిర్ణయము సెలెక్టు కమిటీవారి తగాల 12 నుండి 16 వరకు ఏలూరు, అమలాపురం, విజయనగరం పర్యటన కార్యక్రమం రద్దుఅయింది.

## కేంద్ర తోళ్ల పరిశోధనా సంస్థ

### పబ్లిక్ అకౌంట్సు సంఘంచే తనిఖీ

మద్రాసు, ఏప్రిల్ 1: పబ్లిక్ అకౌంట్సు సంఘం సభ్యులు శ్రీయస్. జి. రంగా, శ్రీ ఎస్. వెంకట్రావు నిన్న అడయార్‌లోని కేంద్ర తోళ్ల పరిశోధనా సంస్థను సందర్శించారు. డైరెక్టరు శ్రీ జె. కాయుడమ్మ వారికి స్వాగతం ఇచ్చి సంస్థలో జరుగుతున్న పనిని వివరించారు.

## ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి మండలి ఏర్పాటు

హైదరాబాదు, ఏప్రిల్ 1 : ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఇవ్వాళ సంచి విద్యుచ్ఛక్తి మండలిని ఏర్పాటుచేశారు రాష్ట్రంలో పూర్తి అయిన విద్యుత్పథకాల నిర్వహణ నిర్వహణమండలి క్రింద వుంటుంది.

కొత్త పథకాల దర్యాప్తు, నిర్మాణం పూర్తి, మెయిన్‌టెనెన్స్ మిషన్ పబ్లిక్ పర్యవేక్షణ క్రింద సేవుంటాయి ఇద్దరు ప్రధాన ఇంజనీర్లతో శ్రీ ఎస్. ఎ. భాదర్ విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల ప్రధాన ఇంజనీరు అనే పేరుతో ప్రభుత్వం క్రింద వుంటారు. శ్రీ వి. పప్పు మండలి క్రింద ప్రధాన ఇంజనీరుగా పని చేస్తారు.

ముక్తఖండ్, తుంగభద్ర, విశాఖపట్నం, హైదరాబాదులోని సూపరింటెండింగ్ ఇంజనీర్లు ప్రభుత్వం క్రింద, విశాఖపట్నం కర్నూలులోని సూపరింటెండింగ్ ఇంజనీర్లు (నిర్మాణం) విజయవాడ, అనంతపురంలోని సూపరింటెండింగ్ ఇంజనీర్లు (ఆపరేషన్) నిర్మాణం, ఆపరేషన్ (తెలంగాణా) సూపరింటెండింగ్ ఇంజనీర్లు మండలి క్రింద వుంటారు.

ప్రభుత్వంలో విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకు సంబంధించిన ప్రధాన ఇంజనీరే మండలికి కార్యదర్శిగా వుంటూ తెలంగాణా సర్కిల్‌లో నిర్మాణం, ఆపరేషన్ పనిని కూడా చూస్తారు.

## కాంగ్రెస్ ప్లానింగ్ సంఘంవారి ఆలోచన

### భూమిశిస్తుపై పంచాయితీలకు సెస్సు అధికారమివ్వ సుముఖత

న్యూఢిల్లీ. ఏప్రిల్ 1: దేశంలో పల్లెపట్టులపై పన్నులు వేసి, ప్రణాళికానిర్వహణకు ఎట్లాలేదన్నా ఇంకో 100 కోట్ల రూపాయలు సాధించవచ్చునని కాంగ్రెస్ తాలూకు ప్రణాళికారచనాసంఘం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.

మద్రాసులో పేస్తున్నవద్దతిని భూమిశిస్తుపైన పంచాయతీలచేత సెస్సును విధింపజేసి, మామూలుగా ఇస్తున్న కూలీకంటే తక్కువకూలీ ఇచ్చి పాటకవు జనంచేత పనిచేయించి, ఇంకా ఇతరమార్గాలను అనుసరించి, ఈ డబ్బును సమకూర్చుకోవచ్చునని పీరి ఆలోచనగా వున్నట్లు గూడా తెలుస్తోంది.

నిన్న కాంగ్రెస్ తాలూకు ఈ సంఘం సమావేశమై (1) మూడో ప్రణాళికకు కావలసిన డబ్బు (2) ధరలు, రాబడి, లాభాలు, కూలీలు (3) సోషలిస్టు పద్ధతి సమాజం యొక్క అర్థం (4) జనపదాలనుంచి సంపాయించవలసిన డబ్బు మొదలుగాగల విషయాలను గూర్చి చర్చించింది.

ఈ చర్చలకు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూను దేశాయంగ మంత్రి మండితపంత్‌ను ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్‌ని, మాజీఆర్థికమంత్రి శ్రీ సి. డి. దేశ్‌ముఖ్‌ను ఈ సంఘం వారు ప్రత్యేకంగా ఆహ్వానించారు.

శ్రీ సి. డి. దేశ్‌ముఖ్‌ను ఈ చర్చలకు పిలవడం ఇంతకు ముందు ఎప్పుడూ లేదు ఇప్పుడు పిలిచారు నేటి చర్చలలో తీయవ అతి ప్రధానమైన పాత్ర నిర్వహించినట్లు తెలుస్తోంది.

దేశంలో ఆహారోత్పత్తిని అధికం చేయవలసిన అవసరాన్ని గూర్చి గూడా వీరు చర్చచేసినట్లు తెలియవస్తోంది. ఇప్పుడు దేశంలో 7 కోట్ల టన్నుల ఆహారధాన్యాలు పండుతున్నాయి.

(5 వ పేజీ చూడుడు)

## కేంద్ర నిర్మాణాల శాఖలో అవినీతి

### విచారణ సంఘం వేయాలని లోక్‌సభలో అభ్యర్థన

న్యూఢిల్లీ, మార్చి 31 :— కేంద్ర పబ్లిక్‌వర్క్సు నిర్మాణంలో అవినీతిని, అంతగొంతీతనాన్ని ఇంకా ఇతర దోషాలనుగురించి విచారణ చేయడానికి ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ మోహన్ స్వరూప్ లోక్‌సభలో కోరారు.

లోక్ సభలో నేడు కేంద్రప్రభుత్వ గృహనిర్మాణం పరిశుభ్రతాశాఖ పద్దులపరించి చర్చ ప్రారంభమైంది.

ఈ సందర్భంలో మాట్లాడుతూ శ్రీ స్వరూప్ ఇలా అన్నారు "కేంద్ర నిర్మాణాలలో ఓవర్‌సీసు వ్యవహరించి ప్రధాన ఇంజనీరు కాలాలు అంతా అవినీతి పరులే. అంతగొంతీ తనం ప్రత్యేకంగా పాటిస్తోంది. ఈ నిర్మాణ పరికరాలు ఎక్కడికి అక్కడ అంతర్రాష్ట్రమవుతున్నాయి. నిర్మాణానికి కావలసిన సామాన్లు కొరతగా వుంటున్నాయి. అందుచేత ఒకరంగాన్ని చేసి ఈ సర్వదోషాలను ఎట్లా పరిహరించుకోవచ్చో ఆలోచన చేయవలసి అవసరం.

దేశంలో ఇళ్ళకొరత ఎక్కువగా వున్నప్పుడు పాత ఇళ్ళను పడగొట్టి అంతస్థులతో మేడలుకట్టే పద్ధతిని మానుకోవాలి. తక్కువ ధరగల్గిన, కార్మికులకు, గృహనిర్మాణ పథకాలైతే వున్నాయిగాని అవి సరిగా పని చేయడంలేదు. మంచికి గూడెములను నిర్మించాలని ఉద్దేశ్యాలైతే వినిపిస్తున్నాయి గాని గూడెములు అట్లాగే వుంటున్నాయి, పెరుగుతున్నాయి. చూస్తూవుంటే నిస్సత్తువుకుంది."

# కొల్లేరు భూములు

## సర్వే అవసరమని విజ్ఞప్తి

ఏలూరు, మార్చి 29: పశ్చిమ గోదావరిజిల్లా కైకలూరు తిరగతుల సంఘ అర్గనైజర్ ఉరిటి రామయ్య ఈ క్రింది విజ్ఞప్తిచేస్తున్నారు.

"కొల్లేరు భూములలో-ఇంకా సర్వే కాని భూములే విశేషంగా వుంది. అస్సర్వేభూమి ఎంతవున్నదో, ప్రతి సంవత్సరం పొగుకు ప్రభుత్వం ఎంతభూమిని లీజుకు మంజూరుచేస్తోందో, అంగులో ఎంతభూమి నికరంగాసాగుఅవుతోందో ప్రభుత్వ అనుమతిలేకుండానే-ఎంతమంది వ్యక్తిగతంగా-ఎంతెంత అస్సర్వేభూమిని అక్రమించి సాగుచేసుకుంటున్నారో, కచ్చితమైన లెక్కలు లేవు."

"కొల్లేరు ఏరియాకు సంబంధించి, జనాభాస్వల్ప సంఖ్యలో నాటుపడ్రంగాన్నున్న కరణాలు, ప్రస్తుతం తయారు చేస్తున్న సాలుగరి సాగు లెక్కలపైనే ప్రభుత్వం ఆధారపడవలసివుంది. దాన్యాగోతులు-నుప్పచేలలు అయిన స్వల్పవ్యవధిలోనే వర్షాలుకురవడం—కరదలురావడం-కొల్లేరంతా జలమయం కావడం మూలంగా, కరణాలు తయారు చేసిన సాగులెక్కలు తనిఖీచేయుటకు తగినంత వ్యవధిపైఅధికార్లకు లేకుండా పోతుంది."

"కొల్లేరు అస్సర్వే భూమిని 8 నుండి 30 ఎకరాలలోపుగలచిన్న భూఖండాలను అనామతుగా అక్రమించుకొని, ప్రతిసంవత్సరం దాన్యాసాగుస్వేచ్ఛగా అనేకమంది చేసుకుంటూనే వున్నారు. ఇట్టిపాపకు అస్సర్వే భూమిలోని పాలుభాగం, సాగులెక్కలలో చూపకపోవడమే, ప్రభుత్వానికి ఎంతోనష్టం కూడ కలుగుచున్నది."

"ప్రభుత్వానికి చెందిన కొల్లేరు అస్సర్వేభూమిని అనామతుగా ఆక్రమించుకొని సాగుచేసుకుంటున్నవారందరు-పాటిని తమ స్వంతి పట్టాభూములుగానే భావిస్తూ, ఎకరం రెండు-మూడువందల రూపాయల కిమ్మత్తున ఇతరులకు స్వేచ్ఛగా అమ్ముకుంటున్నారు. దస్తావేజులు సైతంవ్రాయించి యిచ్చిన యిట్టిఅమ్మకాలు రకరకాలుగా కొన్ని బయటపడుతూన్నవి.

"కాబట్టి, కొల్లేరు ప్రాంతంలోగల అస్సర్వే భూమినంతా పంటనే సర్వేచేయించుట, చాలముఖ్యమైన తక్షణ కార్యక్రమంగా ప్రభుత్వం నడుపుతూ వుండాలి. ఇందుకుగాను, ప్రస్తుతం ఒక్కొక్కకరణం క్రిందనున్న విశాలమునుకొల్లేరు ఏరియాను తగ్గించి, యింకా అవసరమగు కరణాలను అదనంగా నియమించాలి. ప్రస్తుతం, పనిలేదనుకారణంతో వుద్యోగాలనుండి తొలగించుతున్న సర్వేయర్లను కొల్లేరుకు పంటసేపంపియీ పనివికాలంలోనే అస్సర్వే భూమినంతా సర్వేచేయించుట చాలా వుత్తమమని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను."

## పామర్రు ఉపాధ్యాయ పండితపరిషత్తు

పామర్రు, మార్చి 27: పామర్రు ఉపాధ్యాయ పండిత పరిషత్తు వార్షికోత్సవం శ్రీ పి. వి. చలపతిరావు అధ్యక్షతన జరిగింది. శ్రీయుతులు తెన్నేటి మూరి, రంగారావు నాయుడు గారల మృతికి సంతాపం ప్రకటించారు. ఉపాధ్యాయ పండితులను రెండురకాలుగా విభజించి మొదటిరకం పండితులకు రు 90-220 వేతనమూ, రెండవరకం పండితులకు రు 60-170 వేతనమూ ఇప్పించవలసినదిగానూ, సారస్వత వార పత్రికను ప్రచురించి, ప్రతియేడూ ఉత్తమురచనలకు బహుమతులు ఇవ్వవలసిందిగానూ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు. ఈక్రింది కార్యవర్గం ఎన్నికైనారు: అధ్యక్షులు శ్రీ పి. వి. చలపతిరావు, ఉపాధ్యక్షులు శ్రీ మిక్కిలి సేని సుబ్బారావు, కోశాధికారి శ్రీ ఎస్. టి. రాజమన్నారాచార్యులు. కార్యదర్శి శ్రీ కోగంటి దుర్గామల్లి శాస్త్రులరావు, కార్యవర్గసభ్యులు శ్రీయుతులు ఆడుసుమల్లి సుదర్శనరావు, ఐ. గాంధి, అబ్దుల్ వాకింసాహెబ్ గారలు.

(స్వ. వి.)

## పొన్నూరులో రాజకీయ బాధితుని ప్రాయోపవేశం

పొన్నూరు, మార్చి 30: మార్కెట్టు స్థల చెల్లించనవసరం లేకుండా ప్రభుత్వం భూమి ఇవ్వనందుకు నిరసనగా శ్రీ దీవి రామచంద్రరావు అనే పద రాజకీయ బాధితుడు పొన్నూరులోని గాంధీ మంటపంలో ఇవాళ్టి నుంచి అమరణ ప్రాయోపవేశం ప్రారంభించాడు. శ్రీ రామచంద్రరావు కుటుంబంలోని నలుగురూ ఈ నెల 20 నుంచి పస్త్యాగ్రహం ప్రారంభించారు. ఆమరణ ప్రాయోపవేశం చేయదలచినట్లు ప్రభుత్వానికి ఆయన తెలియజేయగానే మార్కెట్టు స్థలం భూమిని ఇస్తామన్నారు. కాని ఇప్పటికీ మనకు మినహాయింపులభించలేదుగా శ్రీ రామచంద్రరావు కోరారు. ప్రభుత్వంవద్దనుంచి ఇంకా సమాధానంరాలేదు. అందుకని నేటి ఉదయంనుంచీ ఆమరణ ప్రాయోపవేశం ప్రారంభించారు. ఆయన కుటుంబ సభ్యులు సత్యాగ్రహిగా ఆయనతో పాటు జయలక్ష్మి కూడా ప్రాయోపవేశం చేస్తోంది. (స్వ. వి.)

# శ్రీ త్యాగరాజ-నారాయణదాస ఉత్సవాలు

## ఆర్థిక సహాయంకోసం అభ్యర్థన

విజయనగరం, మార్చి 27: గత పదిహేను సంవత్సరాలనుంచీ విజయనగరంలో ప్రతిసంవత్సరం సంగీతసభలు ఏర్పాటుచేసి సంగీతకళాభివృద్ధికి నిర్విరామ సేవచేస్తున్న "శ్రీ త్యాగరాజ-నారాయణదాస సంగీతోత్సవ సంఘం"కి ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీవారు సముచితమయిన ఆర్థిక సహాయంచేయాలని, ఈరోజున ఇక్కడ ప్రారంభంఅయిన "త్యాగరాజ-నారాయణదాసు స్మారక సంగీత మహాసభల"లో పలువురు అర్థించారు. ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ఉపాధ్యక్షుడు "సంగీత కళానిధి," "పద్మశ్రీ" శ్రీ బ్రహ్మం వెంకటస్వామి నాయుడు ఉత్సవానికి ప్రారంభోత్సవంచేస్తూ "ఆనందరమజయతి మహారాజు వంటి కళాపోషకుడు ప్రభవిల్లిన ఈ ప్రాంతంలో నేడు లలిత కళలకు తగినంత ప్రోత్సాహం కనిపించకపోవడం విచారించవలసిన విషయం" అన్నారు. "మహారాజులు పరిపాలించిన కళాపోషణ బాధ్యతలు నేడు ప్రజలు స్వీకరించవలసి వచ్చింది. కాని ఈ బాధ్యతలను ప్రజానీకం ఇంకా పూర్తిగా స్వీకరించలేదని నేటి పరిస్థితులుచూస్తే అనిపిస్తున్నది" అనికూడా శ్రీ జాయుడు అన్నారు. డా॥ బి. వి. సంజీవరావు సభకు అధ్యక్షతవహించారు. ఆయన ఇట్లా చెప్పారు: ఇప్పటివరకూ ఈ సంగీతసభలు శ్రీ చొప్పల్లి సూర్యనారాయణ భాగవతారి నిర్విరామ కృషితో జరిగాయి. వారి అకాల మరణంవలన, ఈ సంగీతసభలు నిర్వహణ బాధ్యత ఇతర కళాపోషకులపై పడింది. అంతా సహకరించి ఈ ఉత్సవాలు జయప్రదం చేయాలి. సభ శ్రీ గవర, లక్ష్మీనారాయణ బృందం వారి వేదవచనంతో ప్రారంభం అయింది. కార్యదర్శి శ్రీ చట్టి. లక్ష్మణరావు ఉత్సవసంస్థ నివేదిక సమర్పించారు. సహాయ కార్యదర్శి శ్రీ వి. ఎస్. ఆర్. ఆంజనేయులు వందనసమర్పణ చేశారు.

తరువాత కుమారి ఎం. సుశీల గాత్రకచేరితో సంగీతసభలు ప్రారంభం అయాయి. (స్వ. వి.)

## కొడక్ మానేజరుకు విందు

మద్రాసు, మార్చి 31: మద్రాసులోని ఫోటో సినిమాఫిలింల కంపెనీ మానేజరు శ్రీ ఎస్. ఐ. ఎలికాట్ పదవి విరమించి స్వదేశం వెళ్ళిపోతున్న సందర్భంగా ఆయనకు వీడ్కోలు చెప్పడానికీ, కొత్త మానేజరు శ్రీ ఎస్. రామమూర్తికి స్వాగతమివ్వడానికీ దక్షిణ భారత చలనచిత్ర నిర్మాతలు మార్చి 28-న సభ జరిపారు. దక్షిణ భారత స్టూడియో యజమానుల సంఘం అధ్యక్షుడు శ్రీ బి. నాగిరెడ్డి ముడిఫిలిం కమిటీ సభ్యులైన మరి 14 మంది తెలుగు తమిళనిర్మాతలూ ఆతిథ్య సంఘంగా ఏర్పడి వారిగౌరవార్థం విజయాగార్డెన్స్‌లో విందుచేశారు.

శ్రీ నాగిరెడ్డి మాట్లాడుతూ శ్రీ ఎలికాట్ ఫిలిం పరిశ్రమ శ్రేయోభిలాషికు మిత్రుడుగా ఎంతో సేవచేశారని ప్రశంసించారు. కొత్తగా ఆ పదవి స్వీకరిస్తున్న శ్రీ రామమూర్తి కూడా పరిశ్రమకు చిరపరిచితులని అన్నారు. ఆతిథ్యసంఘం తరపున శ్రీ టి. ఆర్. సుందరం శ్రీ ఎలికాట్‌కు సన్మాన పత్రం చదివి సమర్పించారు. అనంతరం శ్రీ ఎం. రామమూర్తి ఆస్త్రవిద్యా ప్రదర్శనం, కుమారి వాసంతి, మణిల నృత్యప్రదర్శనం జరిగాయి.

# మచ్‌ఖండ్ విద్యుత్తు: మార్కాపురం గిద్దలూరు తాలూకాలకు సప్లయ్

## మంత్రి వెల్లడి: బెస్తవారపుపేటలో విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవం

బెస్తవారపుపేట, మార్చి 28: బెస్తవారపుపేట గ్రామంలో విద్యుచ్ఛక్తి సప్లయి సౌకర్యానికి విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ కె. వి. వరదింగరావు ప్రారంభోత్సవం చేశారు. సభకు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి అధ్యక్షత వహించారు. మంత్రికీ, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునికీ గ్రామపంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఎస్. వి. ఎస్. గుప్త, తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మాదాల రంగయ్య, మండల కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బైసాని కృష్ణమూర్తి, శ్రీ కమ్మరిపల్లి గురుసాధం వినతిపత్రాలను సమర్పించారు. కుటీరపరిశ్రమలకూ వ్యవసాయానికీ విద్యుచ్ఛక్తిని వినియోగించి అభ్యున్నతిని సాధించవలసినదిగా ప్రజలకు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు విజ్ఞప్తిచేశారు.

మచ్‌ఖండ్ విద్యుచ్ఛక్తి పాదిలి నుంచి కంభానికి తీసుకొచ్చి కంభం కేంద్రంగా అటు మార్కాపురం తాలూకాకూ, ఇటు గిద్దలూరుకూ సప్లయి చేయించే ఉద్దేశం కలదని మంత్రి శ్రీ కె. వి. వరసింగరావు చెప్పారు. ఈ పథకాన్ని త్వరలో అమలు జరిపించే కృషి జరుగుతోందన్నారు. జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కుద్దూరి సుబ్బారెడ్డి, పార్లమెంటు సభ్యుడు శ్రీ పెంకటి వెంకట సుబ్బయ్య, శ్రీయుతులు నిమ్మరి వెంకట సుబ్బయ్య, పాండు రంగారెడ్డి, జి. వెంకటరెడ్డి గారలుకూడా ప్రసంగించారు. పంచాయతీ అధ్యక్షుడు వందన సమర్పణ చేశారు.

అంతకుముందు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రంగారెడ్డి గలిజేగుగాళ్ల గ్రామానికిపోయి ఆరోగ్య కేంద్రానికీ, ప్రాథమిక పాఠశాలకూ కడుతున్న భవనాలను చూచివచ్చారు. (స్వ. వి.)

## పీలేరు ఉన్నత పాఠశాలవార్షికోత్సవం

పీలేరు, మార్చి 28: పీలేరు బోర్డు ఉన్నత పాఠశాల వార్షికోత్సవం న్యాయస్థానాల మేజిస్ట్రేటు శ్రీ ఆర్. వి. ఎల్. నరసింహారావు అధ్యక్షతన జరిగింది. క్రమశిక్షణ, సచ్ఛీలం అలవరచుకొనవలసినదిగా విద్యార్థులకు సభాధ్యక్షుడు సలహా చెప్పారు.

### మరంపల్లి వివేకవర్ధనీ ఉన్నత పాఠశాల ఉత్సవం

నల్లగొండ, మార్చి 25: నల్లగొండ జిల్లా మరంపల్లిలోని వివేకవర్ధనీ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం జిల్లా కలెక్టరు ఆధ్వర్యాన జరిగింది. సభకు అర్థికమంత్రి శ్రీ కొను బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. విద్యార్థులకు బహుమతులను శ్రీ బ్రహ్మానందరెడ్డి భార్య పంచిపెట్టారు. గ్రామంలోని ప్రజల అవసరాలను వివరించుతూ మంత్రికి వినతిపత్రం సమర్పించారు. సైన్సానిక ప్రదర్శన జరిగింది.

### తిరుత్తని ఉన్నత పాఠశాల ఉత్సవాలు

తిరుత్తని, మార్చి 29: తిరుత్తని బోర్డు ఉన్నత పాఠశాల ఆంధ్ర సారస్వత సమాజం ఆధ్వర్యాన శ్రీ బూదూరు రామానుజులు రెడ్డిఅధ్యక్షతన ఈ నెల 24న సభ జరిగింది. "అంధ్ర కవితా రీతులు" అనే అంశంపై శ్రీ శంకరం బాడి సుందరాచారి ప్రసంగించారు. తాము రచించిన కావ్యాలనుంచి పద్యాలు చదివారు. శ్రీ విశ్వనాథయ్య వందన సమర్పణ చేశారు.

తిమిళ సారస్వత సంఘ వార్షికోత్సవం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ టి. శివరమణయ్య అధ్యక్షతన జరిగింది. పదస్పులకు శ్రీ జి. గోవిందన్ స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ శివభూషణం వార్షిక నివేదిక చదివారు. శ్రీయుతులు డి. వేదాంతాచారి, బాలసుబ్రహ్మణ్య దీక్షితర్, గోపాలన్, బూదూరు రామానుజులు రెడ్డిగారలు ప్రసంగించారు. కుమారి వత్సల తదితర బాలబాలికల భరతనాట్యం జరిగింది. శ్రీ గోవిందన్ వందన సమర్పణచేశారు.

### తెనాలి వాణీ విద్యాలయం

తెనాలి, మార్చి 29: తెనాలి వాణీ విద్యాలయం వార్షికోత్సవం సందర్భంలో డా॥ ఎస్. వెంకటేశ్వరరావు పతాకోత్సవం జరిపారు. వస్తు ప్రదర్శనను శ్రీ పి. రామచంద్రరాజా ప్రారంభోత్సవం చేశారు. సరస్వతీ పటాన్ని శ్రీ వై. రామచంద్రరావు ఆవిష్కరించారు. సభకు సహార్థి సేక్ జడ్జి శ్రీ కె. చంద్రపాల్ అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఎ. శివరామమూర్తి, ఎల్. వి. పి. ఆర్. విరణేశ్వరశర్మ, కె. ఎస్. కృష్ణమూర్తి, ఆర్. రామిరెడ్డిగారలు ప్రసంగించారు. విద్యార్థులకు బహుమతులను శ్రీ మతి నివేదికా దేవి పంచిపెట్టారు. విద్యార్థులూ, ఉపాధ్యాయులు వైజ్ఞానిక ప్రదర్శనం జరిగింది. మేనేజరు శ్రీ పి. వి. ఎల్. నరసింహారావు వందన సమర్పణ చేశారు.

### బందరు సివిల్ ఇంజనీరింగ్ కాలేజీ

బందరు, మార్చి 28: బందరు సివిల్ ఇంజనీరింగ్ కాలేజీ వార్షికోత్సవం జిల్లా కలెక్టరు శ్రీ బి. సి. గంగోపాధ్యాయ అధ్యక్షతన జరిగింది. ఇంజనీర్లు సాంకేతిక విషయాలకే అధిక ప్రాముఖ్యం ఇవ్వాలని జిల్లా కలెక్టరు సలహా చెప్పారు. ఎ. ఎమ్. ఇ. ఇ పరీక్షలలో ఎ. బి విభాగాలలో మొదటి వారుగా ఉత్తీర్ణులయినందుకు శ్రీయుతులు వి. వి. నరసింహారావు, కె. కోటేశ్వరరావు గారలకు చెరి రు 250 బహుమతిగా జిల్లాకలెక్టరు ఇచ్చారు.

కళాశాల ప్రధానాధ్యాపకుడు శ్రీ ఎస్. టి. జ్ఞానప్రకాశం వార్షిక నివేదిక చదివారు. శ్రీ సి. శేషాచలారం పీడ్కోలు ప్రసంగించారు.

అంతకు ముందు శ్రీ కె. హెచ్. కృష్ణశాస్త్రి అధ్యక్షతన వైజ్ఞానిక సభ జరిగింది. శ్రీ బింజమూరి శివరామారావు ప్రసంగించారు.

## అలమూరులో ఉత్సవాలు

కపిలేశ్వరపురం, మార్చి 26: కపిలేశ్వరపురం ప్రాంత అభివృద్ధిశాఖ ఆధ్వర్యాన ఈ నెల 19, 20, 21, 22 తేదీలలో ఉత్సవాలు జరిగినవి. శ్రీ నరసింహదేవర జనార్దనశాస్త్రి పతాకోత్సవం చేశారు. ఆటల పోటీలను శ్రీ ఉప్పెర్ల లక్ష్మీనారాయణ ప్రారంభించారు. జిల్లా పశు, వ్యవసాయ, పారిశ్రామిక వస్తు ప్రదర్శనను ఈనెల 21 న శ్రీ ఎస్. బి. పి. కె. సత్యనారాయణరావు ప్రారంభించారు. సభకు శ్రీ పిఠాపురం జగన్నాథబాబు అధ్యక్షత వహించారు. 22 వ తేదీ సభకు జిల్లా కలెక్టరు శ్రీ బి. ప్రతాపరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ ఉప్పెర్ల లక్ష్మీనారాయణ వందన సమర్పణ చేశారు. కుమారి ఉప్పర్ల సుబ్బలక్ష్మి జాతీయగీతం గానం చేసింది.

# హరిజన స్త్రీలకు జీవనోపాధి

## మంగళగిరిలో శిక్షణా కేంద్రం ఏర్పాటు

మంగళగిరి, మార్చి 25: హరిజన స్త్రీలకు శిక్షణ ఇచ్చే దుస్తుల తయారీ శిక్షణ కేంద్రాన్ని మంగళగిరిలో భారత ప్రభుత్వం అధ్వర్యాన ఏర్పాటుచేశారు. కేంద్రంవద్ద జిల్లాకలెక్టరు శ్రీ ఎమ్. ఎ. హలీమ్‌కు కేంద్రం అధ్యాపకురాలు శ్రీ ఎమ్. ఎ. రజాక్ స్వాగతం చెప్పారు. సభకు పరిశ్రమల శాఖ అసిస్టంట్ డైరెక్టరు శ్రీ ఎల్. వి. నరసింహారావు అధ్యక్షత వహించారు. శిక్షణ పూర్తి అయిన తరువాత హరిజన మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లూ, ఇతర పరికరాలూ ఇస్తారు. వాటిని ఇతరులకు అమ్మడం, అద్దెకు ఇవ్వడంవంటివి చేయరాదు. హరిజన మహిళలను మాత్రమే కేంద్రంలో శిక్షణకు చేర్చుకుంటారు. ఈ కేంద్రంలో 1957 లో 15 మంది, 1958 లో 20 మంది శిక్షణపొందారు. శిక్షణ పొందిన మొదటి జట్టులో ని అయిదుగురికీ 1958 లో శిక్షణపొందిన ఇరవై మందికీ కుట్టుమిషన్లూ, వాటికి సంబంధించిన ఇతర పరికరాలను జిల్లా కలెక్టరు పంచిపెట్టారు. సంవత్సరం శిక్షణఇస్తారు. శిక్షణకాలంలో అభ్యర్థికి నెలకు రు 25 చొప్పున ఉపకారవేతనం ఇస్తారు. (స్వ. వి.)

## తెలంగాణా ప్రాంతీయ హిందీ ప్రచార సభలు

### ఆహ్వాన సంఘం ఏర్పాటు

ఖమ్మం పెట్టు, మార్చి 28: ఏప్రిల్ 27, 28 తేదీలలో ఇక్కడ జరిగే తెలంగాణా ప్రాంతీయ హిందీ సాహిత్య ప్రచార మహాసభలకు ఈ కింది ఆహ్వాన సంఘం ఏర్పాటైనది.

అధ్యక్షుడు-శ్రీ సుగ్గల అక్కయలింగం గుప్త, ఉపాధ్యక్షులు-శ్రీయుతులు గెల్లా శేషయ్యరావు (మునిసిపల్ చైర్మన్) మేళ్లచెరువు వెంకటసూర్యలక్ష్మి నరసింహారావు, నోముల విశ్వనాథం గారలు, కార్యదర్శులు - శ్రీయుతులు హీరాలాల్ మోరియా, చెరుకూరి రామకోటి, ఊటుకూరు రంగారావు, వీరవల్లి నరసింహారావుగారలు, ప్రచార కార్యదర్శులు-శ్రీయుతులు రాకుమేంద్రరావు సుగ్గల తిరుమలరావు, దొడ్డా సత్యనారాయణరావుగారలు, సభ్యులు-శ్రీయుతులు అరవపల్లి రాధాకృష్ణమూర్తి, పెద్దిలక్ష్మీనారాయణ, జలగం వెంకటరావు, కోట పున్నయ్య, బావా వెంకటకోటయ్య, నుచ్చా వెంకటరామయ్య, హుజూం అలీ, సిద్ధారెడ్డి, యస్. నరసింహమూర్తి, పుల్లఖండం వెంకటేశ్వర్లు, అరవపల్లి బాలకృష్ణ, వసుమతి వెంకటలక్ష్మయ్య, వల్లాల వెంకన్న, అరవపల్లి రామకృష్ణ, ముద్ది వీర్నయ్య, వేబ్బరాజు రుక్మాంగధరరావు, అరవపల్లి సత్యవతీదేవిగారలు.

హిందీ భాషాభిమానులూ పాలకులూ, మహాసభలు విజయవంతంఅయేనిమిత్తం ఆర్థికంగానూ ఇతర విధాలా సహకరించి తోడ్పడాలని ఆహ్వాన సంఘం అధ్యక్షులు విజ్ఞప్తి చేశారు. 27 తేదీ సభకు శ్రీ మోటూరి సత్యనారాయణ అధ్యక్షత వహిస్తారు. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి సాయంత్రం జరిగే కార్యకర్తల సమావేశంలో ఉపన్యసిస్తారట. (స్వ. వి.)

# పిఠాపురం హరిజనవాడ అగ్నిప్రమాదం

## సహాయచర్యలపై మంత్రి ప్రకటన

హైదరాబాదు, మార్చి 30: పిఠాపురం హరిజనవాడలో మార్చి 18 వ తేదీన సంభవించిన అగ్నిప్రమాదం గూర్చి ఇవాళ శాసనసభలో శ్రీ వి. గోపాలకృష్ణ ప్రస్తావించి అగ్నిబాధిత దళిత కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు.

దానిమీద విద్యామంత్రి సమాధానంలో ఇలా చెప్పారు: "157 పాకలు, రెండు పెంకుటిళ్లు, అయిదు కుటుంబాలు అగ్నిప్రమాదానికి గురి అయినాయి. సుమారు 40 వేల రూపాయల వరకు వుంటుందని అంచనా. కలెక్టరు అవసరమైన సహాయచర్యలు తీసుకున్నారు. నిరాశ్రయులైనవారికి గృహనిర్మాణంనిమిత్తం రు 10 వేలపైచిలుకు పంచిపెట్టారు. హరిజనవాడ పునర్నిర్మాణంకోసం ప్రభుత్వం 12 యకరాల భూమిని నిర్ణయించారు."

## రావూరు చేరువలో అగ్నిప్రమాదం

రావూరు, మార్చి 29: రావూరుకు ఒక మైలుదూరంలో మసీదుపేట హరిజనవాడలో అరు ఇండ్లు ఈ నెల 25 న ఆకస్మాత్తుగా తగలపడిపోయినవి. సుమారు రు 5000 ల వరకు నష్టము కలిగిందని అంచనా.

## పాతపాలెంలో గ్రామనాయకుల శిబిరం

గద్వాల, మార్చి 29: గద్వాల తాలూకా పాతపాలెం గ్రామంలో ఈ నెల 26 నుంచి 28 దాకా గ్రామనాయకుల శిక్షణ శిబిరం జరిగింది. 48 మంది శిక్షణపొందారు. శ్రీయుతులు పాగ పుల్లారెడ్డి, జి. వి. ప్రకాశ్ రెడ్డి గారలు ప్రసంగించారు. పోటీలలో గెలవాలనివారికి బహుమతులను పంచిపెట్టారు.

# ఆకాశవాణి

### శుక్రవారం, ఏప్రిల్ 3

**హైదరాబాద్-ఎ**

(405.4 మీటర్లు)

6-30 సుప్రభాతం 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7 తెలుగు వా. 7-15 టి. ఎస్. చంద్రశేఖరన్: వేణువు 7-40 గాంధీచర్చ 8 ఆంగ్ల వా 8-15 హిందీ వా 8-30 భాగీరథీశర్మ, బృందం: భజన్ 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 స్త్రీసంసార్ (హిందీ) 1-00 కార్మికుల కార్యక్రమము 1-30 భాగీరథీ శర్మ, బృందం: భజన్ 1-50 తెలుగు వా 2 వీణ: నిలయవిద్వాంసుడు 2-10 ఉర్దూ వా 2-20 హైదరాబాద్ బి బలె.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 నాటిక (ఉర్దూ) 7 తెలుగు వా 7-15 గాంధీ చర్చ (హిందీ) 7-30 సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్ (మద్రాస్ నుండి రికా) 9 ఆంగ్ల వా 9-15 ఉర్దూ వా 9-30 శ్రీనివాస కల్యాణం (విజయవాడనుండి రికా) 11 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

**హైదరాబాద్-బి**

(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ బలె.

(80.86 మీటర్లు)

మ॥ 12-30 టి. ఎస్. చంద్రశేఖర్: వేణువు 1 హైదరాబాదు ఎ బలె 1-50 తెలుగు వా 2 హైదరాబాదు ఎ బలె 2-10 వీణ: నిలయవిద్వాంసుడు

(60.14 మీటర్లు)

సా॥ 6-00 హైదరాబాదు ఎ బలె -15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగు వా 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాదు ఎ బలె 9-15 లలిత సంగీత్ 9-30 హైదరాబాద్ ఎ బలె 11 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

**విజయవాడ**

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 వాద్యసంగీతం, 6-40 భక్తిరంజని, 7 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాదునుండి రికా, 7-40 గాంధీ చర్చ, 8 ఆంగ్లమున వార్తలు, 8-15 హిందీలో వార్తలు, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 యువవాణి 1-50 తెలుగులో వార్తలు, 2 ప్రసార సమాప్తి.

సా॥ స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 మద్రాసునుండి రికా, 9 ఆంగ్లమున వార్తలు, 9-15 మహమ్మద్ ఖాసిమ్ సాహెబ్: క్లారినెట్, 9-30 శ్రీ నివాస కల్యాణం, 11 ప్రసార సమాప్తి.

**మద్రాస్ (ఎ)**

(319.1 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళగానం 7 తుది ప్పాడలగళి 7-10 నేటి కార్యక్రమ వివరణ (తమిళం) 7-15 క. వా. 7-30 తిరుచ్చి వలె 8 మధురగీత 8-15 ప్రసార సమాప్తి

మ॥ 1 మాదర్ నిగప్చి 1-30 గాన మంజరి 1-40 హి. వా. 1-50 గీత మంజరి 2 క. వా. 2-10 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 5-30 వేణువు క్వార్టెట్ నిలయవిద్వాంసులు 5-45 గాంధీ నిగవురై (తిరుచ్చి నుండి రికా) 6 భజన్ 6-05 ప్రాంతీయ కెయిదిగళ్ 6-15 గ్రామ నిగప్చిగళ్ (తిరుచ్చి నుండి రికా) 7-15 క. వా. 7-30 సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్ టి. చౌడయ్య వయొలిన్ సి. ఎస్. మురుగభూతి మృదంగం 9 వాద్య గోష్ఠి 9-30 పురుమలర్ - లలితగీతాలు 9-45 సంగీతామృతం 10-30 ప్రసార సమాప్తి.

**మద్రాస్ (బి)**

(211.3, 41.32 మీటర్లు)

ఉ॥ 6-55 ఎ బలె 7 తె. వా. 7-15 సంగీతమంజరి 7-30 ఎ బలె 8 ఆం. వా. 8-15 ప్రసారసమాప్తి.

(211.3, 31.28 మీటర్లు)

మ॥ 12 కార్మికుల కార్యక్రమము (తమిళము) 12-30 ప్రసారసమాప్తి 1 కదంబం 1-30 ఆం. వా. 1-40 గీత మంజరి 1-50 తె. వా. 2 లలితసంగీతం 2-10 ప్రసారసమాప్తి.

(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతము 5-50 స్థానిక ప్రకటనలు (ఆంగ్లం) 6 ఆం. వా. 6-5 ఎ బలె 7-15 పంచామృతం సీరియల్ తిమిళి నాటిక (5 వ భాగం) 6-30 కిండికల్ ఎస్. పి. రత్నం 7 తె. వా. 7-15 సంగీతమాల 7-30 ఎ బలె 9 ఆం. వా. 9-15 ఆంగ్ల ప్రసంగం. ఎల్. ముత్తుసామి 9-25 వాద్యసంగీతం 9-30 ఎ స్పెల్యాసంగీతం 10-30 ప్రసారసమాప్తి.

# పల్లెర్లమూడిలో ఉత్సవాలు

మానుమాన్ జంక్షన్, మార్చి 28: కృష్ణాజిల్లా ముసునూరులఅభివృద్ధి కేంద్రానికి చెందిన పల్లెరమూడి గ్రామంలో అభివృద్ధిశాఖ ఆధ్వర్యాన ఈ నెల 22 నుంచి 28 దాకా ఉత్సవాలు జరిగినవి. శ్రీ దాసరి వెంకటసుబ్బయ్య పతాకోత్సవం జరిపారు. ఉత్సవాలను జిల్లా ప్రణాళికలశాఖాధికారి శ్రీ కె. జ్వాలా నరసింహం ప్రారంభించారు. సభకు శ్రీ విద్యుత్ కుమార అప్పారావు అధ్యక్షత వహించారు

శ్రీమతి మానికొండ సూర్యవతి ప్రసంగించారు. 28 వ తేదీ సభకు డాక్టరు పాలూరి వెంకటరత్నం అధ్యక్షత వహించారు. ఆ రాత్రి జరిగిన సభలో శ్రీయుతులు వల్లంకి విశ్వేశ్వరరావు, దాసరి నాగభూషణం, అభివృద్ధిశాఖ ఉద్యోగి శ్రీ బి. బంకట్ సింగ్ ప్రసంగించారు. 24 వ తేదీ సభకు డాక్టరు ఎమ్. శంకర్‌రావు అధ్యక్షత వహించారు. శ్రీ కె. రాధాకృష్ణరెడ్డి ప్రసంగించారు. సాంఘికవిద్యాశాఖాధికారి శ్రీ కోటేశ్వరరావు, గ్రామసేవక శ్రీ అవధాని వందన సమర్పణ చేశారు.

## హరిజనవాడలో స్వయంకృషి

వీరవల్లి అభివృద్ధి ప్రాంతాలోని తిప్పనగుంట హరిజనవాడలో హరిజనులు మార్చి మొదటి తేదీన మట్టిరోడ్డు నిర్మించారు. మంచినీటి చెరువు తవ్వారు. హరిజనులందరూ మూడు రోజులు శ్రమదానంచేశారు. ఆరుగోలను గ్రామీణ కార్యకర్త శ్రీ వల్లంకి మహదేవరావు, తిప్పనగుంట పంచాయతీ అధ్యక్షులు శ్రీ కోగంటి సాంబారావు హరిజనులతో పాటు శ్రమదానం చేశారు.

# మార్కెట్ ధరలు

## హైదరాబాదు

హైదరాబాదు, ఏప్రిల్ 1: (శ్రీ కొట్టూరు సీతయ్యగుప్త, ఉస్మాన్ గంజ్, హైదరాబాదు.)

| | | |
|---|---|---|
| 1 సన్నబియ్యం | కొ. 58.00 | పా 64.00 |
| 2 దొడ్డుబియ్యం | 54/55.25.00 | |
| 3 అప్పుడుపుబియ్యం | 54.00/57.00 | |
| 4 19 నంబరుబియ్యం | 51.25/59.00 | |
| 11 తెల్లజొన్నలు | 39/42.00 | |
| 12 రబీజొన్న | 33/34 00 | |
| 13 పచ్చజొన్నలు | 35/37 | |
| 14 పసుపు | 65/78.00 | |
| 15 కందులు | 63/64 | |
| 16 ఎర్రకందులు చిన్నవి | 54/57.00 | |
|

# కేరళ మంత్రి వర్గం రాజీనామాప్రసక్తిలేదు

## శ్రీ ఎ. కె. గోపాలన్ వివరణ

రాజమండ్రి, మార్చి 29: ఆంధ్ర బియ్యం కొనుగోలు వ్యవహారం కారణంగా కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం రాజీనామా ఇచ్చే ప్రసక్తేలేదని వివరిస్తూ పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎ. కె. గోపాలన్ ఒక ప్రకటన చేశారు. ఆంధ్ర బియ్యం కొనుగోలు వ్యవహారం సందర్భంలో కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం సిగ్గుపడవలసినంత సంగతేమీ జరగలేదని, కాకపోతే నివారించడానికి వీలైన స్థాయి కంటే జరిగిందనీ స్పష్టమైనదన్నారు. ప్రభుత్వమే నేరుగా బియ్యం కొనేందులు వర్తకం ద్వారా తెప్పిస్తే ఇంతకంటే చవకగా బియ్యం లభించి ఉండేదని విచారణ సంఘం అభిప్రాయపడినదన్నారు. బియ్యం వర్తకులను నమ్మకుండా కేరళ అంతటా ప్రభుత్వమే బియ్యం వాణిజ్యం నిర్వహించడం ఇప్పటి విధానం కనుక విచారణ సంఘం సూచించిన పద్ధతిని అమలులోకి తీసుకువస్తే ఆహార విధానం అంతా అవకతవకలవుతుందని శ్రీ గోపాలన్ వివరించారు.

రాష్ట్రంలోని ప్రజలకు విడోవిధంగా బియ్యం సరఫరా చేయించడానికనే ఔదార్యంగా వ్యవహరించినందుకు కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని శ్రీ గోపాలన్ అభినందించారు. కేరళ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి అవలంబించిన పద్ధతులన్నీ విఫలమైపోగా, శాసనసభకంటే న్యాయస్థానాలకు ఎక్కువగౌరవముండాలని, ఆరాష్ట్రంలోని ప్రతిపక్షపక్షాలు ధర్మసూత్రాలను వల్లిస్తున్నవని విమర్శించారు. ప్రజలు-పార్లమెంటు-శాసనసభలే ముఖ్యం కానీ న్యాయస్థానాలు కానే కావన్నారు. ఆంధ్ర బియ్యం కొనుగోలు వ్యవహారాలపట్ల కేరళ ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరినిబట్టి ప్రజాస్వామిక విధానాలను ఆ ప్రభుత్వం మన్నిస్తున్నట్టు కనిపించడం లేదంటూ కేరళ శాసనసభ కాంగ్రెసు పక్షనాయకుడు శ్రీ పి. టి. చాకోచేసిన ప్రకటనపట్ల శ్రీ గోపాలన్ ఆశ్చర్యం ప్రకటించారు. ఇంతవరకూ రామమూర్తి సంఘం మద్దతునిచ్చేవరకట్టం. ఆహారధాన్యాల స్థితిపై అశోక మెహతా సంఘం నివేదికవంటి ఎన్ని నివేదికలను, కాంగ్రెసు ప్రభుత్వం నిర్లక్ష్యం చేయలేదని శ్రీ గోపాలన్ ప్రశ్నించారు.

తంజావూరులో జరిగే కిసాన్‌సభ వార్షిక సమావేశంలో దేశం అంతటా భూమి సంస్కరణలలోనం అమలుజరపవలసిన కార్యక్రమం నిర్ణయం అవుతుందని శ్రీ గోపాలన్ వివరించారు. నాగపూర్ కాంగ్రెసు సభలలో ఆమోదించిన సహకారవ్యవస్థ తీర్మానాలను ప్రశంసించి సొంత ఆస్థిభావం అనేది భారత రైతులలో నాటుకుపోయింది. కనుక సహకారవ్యవస్థకి వారిని సుముఖం చేయడానికి కొంతకాలంపడుతుందని గమనించడం అవసరమన్నారు. వ్యవసాయ కూలీలకూ, భూములులేని రైతులకూ భూములనుఇచ్చి వాటిని సాగుచేయడంలో వారికి సహాయపడడమే ప్రస్తుత కర్తవ్యమని వివరించారు.

### తెనాలిలో పశుప్రదర్శనలు

తెనాలి, మార్చి 28: తెనాలిలో కొగానమ్మపేటలో ద్వితీయ ఆంధ్రప్రదేశ్ పశు ప్రదర్శనసంఘం యాజమాన్యాన శ్రీరామనవమి ఉత్సవంలో పశుప్రదర్శనలు జరుగుతాయి. రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కొత్తి రఘురామయ్య ప్రదర్శనలను ప్రారంభించడానికి అభ్యర్థించారు. (స్వ. వి.)

### దుగ్గిరాల పసుపు వ్యాపారస్థుల సంఘం

తెనాలి, మార్చి 28: దుగ్గిరాల పసుపు వ్యాపారస్థుల సంఘానికి ఈ దినవ కార్యవర్గం ఎన్నికైనారు: అధ్యక్షుడు-శ్రీ నందిపాటిఆదినారాయణ ఉపాధ్యక్షుడు-శ్రీ సర్కోరాం ఫల్గుణజీ కార్యదర్శి-శ్రీ నిమ్మగడ్డదేవరభరతరామయ్య సహాయకార్యదర్శి - శ్రీ లోకే పూడి రామలింగయ్య, కోశాధికారి - శ్రీ నుంచిసేని నరసింహారావు, కార్యవర్గ సభ్యులు-శ్రీయుతులు కంభంపాటి నారాయణ, కంభంపాటి సాంబయ్య, ఫిజన్నుదాస్ అమీచంద్, కొమ్మనేని రామారావు, నిమ్మగడ్డ నారాయణమూర్తి, లంకా సీతారామయ్యగారలు.

### ఆంధ్రప్రదేశ్ దేవాలయ శిల్ప పరిశీలక సంఘం

తెనాలి, మార్చి 28: తెనాలిలో సుప్రసిద్ధ వాస్తుకళావేత్త, శిల్పదర్శనాది బహు గ్రంథకర్త, ఆంధ్ర శిల్ప కళా పరిషత్తు కార్యదర్శి తెనాలి కళాశాలాధ్యక్షులు శ్రీ కొండూరు వీరరాఘవాచార్యులు దేవాలయ శిల్ప పరిశీలక సంఘ సభ్యులుగా నియమితులైనారు. (స్వ. వి.)

### పాస్‌పోర్టు ఆఫీసు టెలిగ్రాఫ్ అడ్రసు

మద్రాసు, మార్చి 30: మద్రాసు నగరంలోవున్న రీజనల్ పాస్‌పోర్టు ఆఫీసు, ఆఫీస్ ఆఫ్ ది కంట్రోలర్ ఆఫ్ ఎమిగ్రేషన్ అన్న రెండు భారత ప్రభుత్వ కార్యాలయాలకి 1959 ఏప్రిల్ నుండి సూచించిన్నీ పాస్‌పోర్టు టెలిగ్రాఫు ఎడ్రెసు అనులులోకి వస్తుంది. ఇంతవరకు మొదటి కార్యాలయానికి "స్యాసుపోర్టు" అనీ రెండవదానికి "కలోనియల్" అనీ టెలిగ్రాఫు ఎడ్రెసులు వుంటూవచ్చాయి.

ఆంధ్రప్రదేశ్ లఘుపరిశ్రమలమంత్రి శ్రీ అవగాని భగవంతరావును కృష్ణాజిల్లా మత్స్యపారిశ్రామిక యూనియన్ తరపున రాయబారసంఘం ఈమధ్య కలుసుకున్నది. శ్రీ అవనిగడ్డ నాగభూషణం, ఎన్. అప్పారావు తర్మ, లంకే వీరరాఘవయ్య ప్రభృతులు ఇందులో వున్నారు.



మార్చి 21, 22 తేదీలవ విశాఖపట్టణం సిటీ హైస్కూలులో నిర్వహింపబడిన విశాఖజిల్లా హిందీప్రచారక ప్రశిక్షణ శిబిరం. కుర్చీలలో మధ్యకూర్చున్నవారు: శిబిరవాసుల వీడ్కోలు సభాధ్యక్షులు శ్రీ సి. మహాదేవన్, ప్రిన్సిపాల్, ఆంధ్ర యూనివర్శిటీ, వాల్తేరు.

# శ్రీ కళావంటి నాయకుడు

## "సభూతో నభవిష్యతి"

## ఆప్తమిత్రుణ్ణి కోల్పోయామని అన్నివర్గాల ఆంధ్రుల అశ్రుతర్పణ

మద్రాసు, ఏప్రిల్ 1: "శ్రీ కళా అస్తమయం ఆంధ్ర దేశానికి తీరనిలోటు, అటువంటి నాయకుడు ఆంధ్రలో నభూతోనభవిష్యతి" అని అన్ని వర్గాలవారు సంతాపం ప్రకటిస్తున్నారు.

రాజకీయ బాధితులు, వాణిజ్య సంఘాలు తమ ఆప్త మిత్రుణ్ణి కోల్పోయామని విచారిస్తున్నారు. గ్రామ గ్రామాన సభలు జరిపి తమ సంతాపం ప్రకటిస్తున్నారు.

### విజయవాడ యువజన కాంగ్రెస్ శ్రద్ధాంజలి

విజయవాడ, మార్చి 29: రెవెన్యూ శాఖామాత్యులు శ్రీ కళా వెంకట్రావు స్వర్గస్థులైనారని విన్న వెంటనే, పట్టణ యువజన కాంగ్రెస్ సంఘకార్యవర్గం శ్రీ వాండ్రాసి పోతిన్న అధ్యక్షతన సమావేశమై సంతాపాన్ని ప్రకటించారు. కార్యదర్శి శ్రీ బుద్ధారాములు తమవిచారాన్ని ప్రకటిస్తూ ఆంధ్రదేశం ఒక రాజకీయ చతుర చాణుక్యుని కోల్పోయిందని రెవెన్యూశాఖలో ఒక ప్రజ్ఞాపురంధరుడు అస్తమించడం తీరనిలోటనీ అన్నారు. సభ అంతే మంత్రి ఆత్మశాంతికి భగవంతుని ప్రార్థిస్తూ ఒకనిముషం మౌనం ప్రకటించారు. ఉదయం కరపత్రం ప్రకటించి దూరశ్రవణ యంత్రంగల వాహనద్వారా పట్టణమంతా సంతాప సూచకంగా హర్తాళ్ చేయవలసినదిగానూ, హైదరాబాద్ రోడ్ వద్ద మంత్రి శ్రాతిక జరిపిన శ్రద్ధాంజలి సమర్పించే కార్యక్రమంలో పాల్గొనవలసినదిగానూ ప్రజలకు విజ్ఞప్తిచేశారు. హైదరాబాద్ రోడ్ వద్ద మంత్రి శ్రాతిక జరిపినికి పట్టణ యువజన కాంగ్రెస్ తరపున అధ్యక్షులు శ్రీ వాండ్రాసి పోతిన్న, కార్యదర్శి శ్రీ బుద్ధారాములు పూలమాలలు సమర్పించి తమ భక్త్యంజలి సమర్పించారు. శ్రీ చదలవాడ పిచ్చయ్య, మిద్దారామకృష్ణారావుస్వామి మొదలగు ప్రముఖులు కాంగ్రెసు కార్యకర్తలు పట్టణములోని వర్తక వాణిజ్య కార్మిక ప్రతినిధులు పూలమాలలుసమర్పించారు. వేలాదిజనం హాజరై జై. జై. నినాదాలతో జోహారు లర్పించారు.

### సంతాప సభ

విజయవాడ, మార్చి 28: ఇవాళ్ళ సామారంగం చౌకులో జరిగిన సభకు శ్రీ మల్లెల శ్రీరామమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ శ్రీరామమూర్తి శ్రీ కళా వెంకటరావుగారి జీవిత విశేషాలనూ, కాంగ్రెసు కార్యదర్శిగా, మంత్రిగా, వారు చేసిన అఖండ కృషిని త్యాగాలనూ వివరించి, శ్రీ వేంకటరావుగారివంటి నాయకుడు, 'సభూతో నభవిష్యతి' అన్నారు. శ్రీ నూతులపాటి తులసీరావు, కోటేశ్వరరావు, కనకారావు, రాయనిరాములు, ప్రసంగించారు. అధ్యక్షులు ప్రతిపాదించిన సంతాప తీర్మానమును సభ్యులు నిల్చుని ఆమోదించారు. కీ॥ శే॥ మోతే నారాయణరావుగారి మరణమునకుకూడా సభవారు సంతాపం ప్రకటించారు.

### తెలంగాణా రాజకీయ బాధితుల సంతాపం

హైదరాబాదు, మార్చి 30: తెలంగాణా రాజకీయ బాధితుల సంఘం సమావేశకర్త శ్రీ ప్రేమరాజ్ యాదవ్ ఇలా ప్రకటిస్తున్నారు: "శ్రీ కళా వెంకటరావుగారి ఆకస్మిక మరణం ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ బాధితుల నందరినీ దుఃఖ సముద్రంలో ముంచిందనటానికి సందేహంలేదు. ముఖ్యంగా రాజకీయ బాధితులకు వారిని మించిన మిత్రుడులేడు. వారికి రాజకీయ బాధితుల బాధలు బాగా తెలుసు. ముఖ్యంగా తెలంగాణా రాజకీయ బాధితులు వారినుంచి ఎంతో ఆశించారు. సహాయంకోసం తెలంగాణా రాజకీయ బాధితులు చేస్తున్నయత్నం పట్ల వెంకట్రావుగారికి సంపూర్ణ సానుభూతి వుండేది. ఆయన సహాయంతో మా కృషి సఫలమౌతుందని ఆశించాం. ఆయన ఈ అకాల అస్తమయం సందర్భంలో తెలుగుదేశంలో అందరితో బాటు తెలంగాణా రాజకీయ బాధితులు కూడా గాఢమైన సంతాపం చెందుతున్నారని చెప్పనక్కర్లేదు. వారికి ఇవే మా శ్రద్ధాంజలి."

### రాజమండ్రిలో సంతాపసభ

రాజమండ్రి, మార్చి 30: శ్రీ కళా వెంకట్రావుగారి ఆకస్మిక మరణానికి తమ గాఢ సంతాపమును వెల్లడిస్తూ - పౌరసభ, వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ దేవతి రామ మోహనరావు అధ్యక్షతన జరిగింది. సర్వ శ్రీ జక్కెట్ట సత్యనారాయణ, సలుమూరి పోతరాజు, ముట్నూరి సోమసుందరం, బుద్ధవరపు సూర్యనారాయణమూర్తి, అరవ వేంకటస్వామి, రాయపూడి రామకృష్ణ, సుసర్ల బ్రహ్మదేవరశాస్త్రి మొదలైనవారు ప్రసంగించారు. అపరచాణక్యులు శ్రీ కళా అస్తమయం ఆంధ్రదేశానికే తీరని లోటు అని అన్నారు.

నిన్న సాయంత్రం జరిగిన పురపాలక సంఘ ఉన్నతపాఠశాల పూర్వవిద్యార్థి సంఘ వార్షిక సమావేశానికి అధ్యక్షత వహిస్తూ - డాక్టర్ ఎం. వి. కృష్ణారావు కళా వారి అస్తమయం పల్ల ఆంధ్రదేశము సాటిలేని ప్రజ్ఞాశాలిని గోల్పోయిందన్నారు. విద్యార్థిగా కళా వారు అసహాయోధ్యమంలో ప్రవేశించి నది మొదలు రాజకీయరంగంలో 'కళా' విశిష్ట పాత్రను వివరించి, అధ్యక్ష పీఠం నుంచి గద్గదిక స్వరంతో సంతాప తీర్మానమును ప్రతిపాదించారు. స్వ.వి.

### కాకినాడలో సంతాప సభ

కాకినాడ, మార్చి 29: జమీలను రద్దుచేసిన రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు భూమి సంస్కరణలను అమలులోకి తీసుకురానున్న తరుణంలో మరణించడం ఆంధ్రకు తీరనిలోటు అని పట్టణ కాంగ్రెసు ఆధ్వర్యాన జరిగిన సంతాప సభలో శ్రీ చావలి రామసోమయాజులు అన్నారు. శ్రీ తల్లాప్రగడ రామచంద్రరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కొమండూరి శేషకోపం, మర్ల అప్పయ్యశాస్త్రి, నారాయణస్వామి, దంటు భాస్కరరావు, కస్తూరి వెంకటాచలం, సిద్ధా నాగభూషణం తదితరులు ప్రసంగించారు.

శ్రీ కళా వెంకటరావు కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ సంతాప తీర్మానం చేశారు. పట్టణ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ చింతాసుబ్బారావు వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

### తణుకులో

తణుకు, మార్చి 30: రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు మృతికి సంతాప సభ శ్రీ లెన్నేటి కోదండరామయ్య అధ్యక్షతన జరిగింది. శ్రీయుతులు కలిదిండి సత్యనారాయణరాజు, కీనిరామారావు, కొత్రాలపల్లి సుబ్బారావు, వనిక సత్యనారాయణగారలు ప్రసంగించారు. ఆతరువాత సంతాప తీర్మానం చేశారు.

తర్వాత పట్టణ, మండల కాంగ్రెసు సంఘాల యాజమాన్యాన తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ చేమూరి వెంకట్రామరాజు అధ్యక్షతనమరొకసంతాప సభ జరిగింది. శ్రీయుతులు కలిదిండిసత్యనారాయణరాజు, నిడదవోలు మృత్యుంజయరావు, కొత్రాలపల్లి సుబ్బారావు, ఇమటూరి శేషరాజు, సంక్రాంతి సుబ్బారావుగారలు ప్రసంగించారు. మోతే నారాయణరావు, కళా వెంకట్రావుగారల మృతికి సంతాప సానుభూతి తీర్మానాలను చేశారు.

శ్రీ కోట నారాయణమూర్తి అధ్యక్షతన సినిమా థియేటర్ సంఘం సమావేశమై సానుభూతి సంతాప తీర్మానంచేశారు. పట్టణంలో హర్తాళ్ జరిగింది. (స్వ.వి.)

### సంగళగిరి మండల కాంగ్రెసు సంతాపం

మంగళగిరి, మార్చి 28: రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావు ఆకస్మిక మృతికి మండల కాంగ్రెసు సానుభూతి సంతాప తీర్మానం చేసింది. శ్రీ గోలి వీరాంజనేయులు సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కాళంగి వెంకటరత్నం, వెనిగళ్ళనరసింహస్వామి దామెర్ల తాతయ్య, గారలు ప్రసంగించారు. (స్వ. వి.)

### చిత్తూరులో సంతాప సభ

చిత్తూరు, మార్చి 30: శ్రీ కళా వెంకట్రావు ఆకస్మిక మృతికి చిత్తూరు తాలూకా పట్టణ, మండల కాంగ్రెసు సంఘాల ఆధ్వర్యాన నిన్న జరిగిన సభలో సంతాపం ప్రకటించారు. శ్రీ డి. శ్రీనివాసఅయ్యంగార్ అధ్యక్షత వహించారు. శ్రీయుతులు టి. కె. టి. ఎస్. ఆర్. తాతాచార్యులు, కె. సి. వెంకట్రాజు, గోపాలన్ విశ్వనాథం గారలు ప్రసంగించారు. శ్రీ మోతే నారాయణరావు మృతికి కూడా సంతాపం ప్రకటించి సానుభూతి తీర్మానాలు చేశారు. (స్వ. వి.)

### రామచంద్రపురంలో హర్తాళ్

రామచంద్రపురం, మార్చి 28: రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావు మృతికి సంతాపంగా రామచంద్రపురంలో హర్తాళ్ జరిగింది. దుకాణాలనూ, కార్యాలయాలనూ మూసేశారు. జాతీయ పతాకాలను సగం దించారు.

### గుడివాడలో సంతాప సభ

గుడివాడ, మార్చి 30: గుడివాడ పట్టణ కాంగ్రెసు కార్యవర్గం శ్రీ కటారి సత్యనారాయణ అధ్యక్షతన మొన్న సమావేశమై రెవెన్యూ మంత్రి శ్రీ వెంకట్రావు మృతికి సంతాప సానుభూతి తీర్మానం ఆమోదించింది.

శ్రీ ముదునూరు గురాజా అధ్యక్షతన జరిగిన సంతాపసభలో శ్రీయుతులు మూడెడ్ల రామారావు, వి. వి. రావు, కొగంటి రాజాపయ్య, పలపతిరావు మొదలైనవారు ప్రసంగించారు. శ్రీయుతులు మోతే నారాయణరావు కళా వెంకట్రావుగారల మృతికి సంతాప సానుభూతి తీర్మానాలు చేశారు.

### బాపూజీ సేవాసమితి సంతాపం

రాజమండ్రి, మార్చి 30: శ్రీ త్యాగరాజ, నారాయణదాస, బాపూజీ సేవాసమితి శ్రీ నిడదవోలు అచ్యుతరామయ్య అధ్యక్షతన సమావేశమై రాజకీయ దురంధరుడు రెవెన్యూమంత్రి కళా వెంకట్రావుగారి అకాలమృతికి సంతాపాన్ని ప్రకటించారు. ఒక సంవత్సరము పైసమితి సభ్యులకు అధ్యక్షులుగా ఉండి, తమకు ఆధ్యాత్మికంగాఉన్న అభిమానంను తెలియజేసిన వెంకట్రావుగారిని గురించి శ్రీ మొక్కపాటి రామకృష్ణమూర్తి బుగ్గా పాపయ్యశాస్త్రిగారలు మాట్లాడారు. వారి కుటుంబానికి తమ సమితి విచారాన్ని తెలియపరుస్తూ తీర్మానించారు.

### ఏలేశ్వరంలో హర్తాళ్

ఏలేశ్వరం, మార్చి 28: శ్రీ కళా వెంకట్రావు ఆకస్మిక మృతికి సంతాపంగా ఏలేశ్వరంలో హర్తాళ్ జరిగింది. శ్రీ సురభి నరసింహం అధ్యక్షతన సంతాపసభ జరిగింది. శ్రీయుతులు హెచ్. ఆర్. హితార్థి, చందన అప్పారావు, గంజేటి సూర్యనారాయణగారలు శ్రీ వెంకట్రావుకు శ్రద్ధాంజలి సమర్పించారు. సభికులు రెండు నిముషాలు మౌనంగా నుంచుని సంతాప సానుభూతి తీర్మానం ఆమోదించారు.

### టిటిఘార్‌లో సంతాప సభ

టిటిఘార్, మార్చి 30: ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ మంత్రి ఆకస్మిక మృతికి సంతాపసభ ఆంధ్ర సాహితీ ప్రచారసభ ఆధ్వర్యాన నిన్న జరిగింది. శ్రీయుతులు విశ్వనాథకవి, దండాసి, అప్పారావుగారలు శ్రీ వెంకట్రావుకు శ్రద్ధాంజలులు సమర్పించారు.

### తూర్పుగోదావరిజిల్లా గ్రామోద్యోగుల సంతాపం

కొత్తపేట, మార్చి 29: రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావు ఆకస్మిక మృతికి తూర్పుగోదావరిజిల్లా గ్రామోద్యోగుల సంఘ కార్యవర్గం సంతాప సానుభూతి తీర్మానం చేసింది.

### విజయవాడ విశ్వబ్రాహ్మణ సంఘం సంతాపం

విజయవాడ, మార్చి 30: శ్రీ అంపలూరి అప్పారావు అధ్యక్షతన జరిగిన విజయవాడ విశ్వబ్రాహ్మణసంఘంసమావేశంలో రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావు మృతికి సంతాప తీర్మానం చేశారు. శ్రీయుతులు సర్వసిద్ధి సూర్యనారాయణాచార్యులు, సూర్యప్రకాశరావు, గొన్నాభక్తుల బ్రహ్మంఆచార్యులు, కొత్తూరు విశ్వనాథం, ముందరపు సత్యాచార్యగారలు ప్రసంగించారు. శ్రీ మోతే నారాయణరావు మృతికి సంతాపతీర్మానం చేశారు.

### శ్రీ జి. కోటయ్య సంతాపం

రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావు ఆకస్మికమృతికి ఆంధ్రరాష్ట్ర జాతీయ చేనేత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ జి. కోటయ్య సంతాపం ప్రకటించారు.

### గుంటూరు పురపాలకుల సంతాపం

గుంటూరు, మార్చి 31: రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావు మృతికి సంతాపంగా నిన్నసాయంకాలం గుంటూరు పురపాలక సంఘం సమావేశాన్ని వాయిదావేశారు. శ్రీ నడింపల్లి వెంకటలక్ష్మీనరసింహారావు సమావేశానికి అధ్యక్షత వహించి సంతాప సానుభూతి తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఏకగ్రీవంగా సభ్యులు తీర్మానాన్ని ఆమోదించి రెండునిమిషాలు మౌనంగా నిలుచున్నారు.

పట్టణ కాంగ్రెసు, బాపూజీ సేవాసంస్థ తరపునా, వివిధ మండల కాంగ్రెసు సంఘాల తరపునా సంతాప సానుభూతి తీర్మానాలను ఆమోదించారు.

ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ పతాకాలను సగందించి సెలవు ప్రకటించారు. (స్వ. వి.)

### కపిలేశ్వరపురంలో సంతాపసభ

కపిలేశ్వరపురం, మార్చి 28: కపిలేశ్వరపురం గ్రామస్థులు సమావేశమై శ్రీ కళా వెంకట్రావుగారి మృతికి సంతాపం ప్రకటించారు. వారి బంధువులకు సానుభూతి తెలుపుతూ వారి ఆత్మకు శాంతికలుగుగాక అని తీర్మానం చేశారు.

### పెద్దాపురంలో హర్తాళ్

పెద్దాపురం, మార్చి 28: రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావు మృతికి సంతాపంగా ఇవాళ్ళ ఇక్కడ హర్తాళ్ జరిగింది. డా॥ తిరుపంగళాచారి అధ్యక్షతన సంతాపసభ జరిగింది. శ్రీయుతులు భారతుల సుబ్బారావు, బరపోల రావు, వ్యాఖ్యాన, చంద్రరావు మొదలైనవారు ప్రసంగించారు. శ్రీ వెంకటరావు కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ తీర్మానంచేశారు. స్వ. వి.

### పెనుగొండలో హర్తాళ్

పూడూరు, మార్చి 30: ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావు, సర్వోదయ వ్యాపకులు శ్రీ మోతే నారాయణరావుగార్ల మరణానికి విచారంగా ఈ నెల 28న పెనుగొండ పట్టణంలోని పాఠశాలలనూ, దుకాణాలనూ, కాఫీ హోటళ్లనూ మూసివేసి హర్తాళ్ జరిపినారు.

### యలమంచిలిలో హర్తాళ్

యలమంచిలి, మార్చి 29: రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావు మృతికి సంతాపంగా ఇక్కడ హర్తాళ్ జరిగింది. నిన్న జరగవలసిన పంచాయతీ బోర్డు సమావేశాన్ని వాయిదావేశారు. గ్రామపంచాయతి అధ్యక్షుడు శ్రీ జ. ఎల్. నారాయణ అధ్యక్షతన సంతాప సభ జరిగింది. శ్రీ వెంకటరావు మృతికి సంతాపం ప్రకటిస్తూ తీర్మానం చేశారు. (స్వ. వి.)

### ఒంగోలులో

ఒంగోలు, మార్చి 30: పట్టణ కాంగ్రెసు అధ్యర్యాన శ్రీ పి. రామచంద్రరావు అధ్యక్షతన నిన్న జరిగిన సభలో రెవెన్యూమంత్రి శ్రీ వెంకట్రావు ఆకస్మికమృతికి సంతాపం ప్రకటిస్తూ తీర్మానంచేశారు. శ్రీయుతులు ఆదిపూడి వెంకటసుబ్బారావు, గుండ్లపల్లి ఆదినారాయణ, కోట విశ్వనాథంగారలు ప్రసంగించారు.

ఒంగోలు నావిగేషన్ ఉద్యోగులు నిన్న సమావేశమై రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావు ఆకస్మిక మృతికి సంతాపం ప్రకటించారు.

శ్రీ కళా వెంకట్రావు మృతివల్ల ఆంధ్రదేశం సమర్థుడైన రాజకీయవేత్తను కోల్పోయిందని శ్రీ చుండి జగన్నాథం ప్రకటించారు. (స్వ. వి.)

### శ్రీ చెరుకువాడ లక్ష్మీనరసింహంపంతులు విచారం

నర్సాపురం, మార్చి 31: రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావు ఆకస్మిక మృతికి శ్రీ చెరుకువాడ లక్ష్మీనరసింహం పంతులు విచారం ప్రకటించారు. ఆంధ్రులు ఒక గొప్ప నాయకుణ్ణి కోల్పోయినారన్నారు.

శ్రీ కళా వెంకట్రావు ఆకస్మిక మృతికి పురపాలక సంఘం, న్యాయవాదుల సంఘం సంతాప తీర్మానాలు చేసినవి. టెయిలర్ హైస్కూలు మూసేశారు. పట్టణ కాంగ్రెసు ఆధ్వర్యాన నిన్న సంతాపసభ జరిగింది. (స్వ. వి.)


## ప్రకటన

ఈ క్రింది జిల్లాలలో ఆంధ్రపత్రిక, పనిత్రవారపత్రిక, భారతులను వారి స్వంతజాబ్యాలపై విక్రయించుటకు స్టాకిస్టులుగా నియమించ బడినది.

| టౌను | జిల్లా | ఏజంటు పేరు |
|---|---|---|
| 1. అరగొండ | చిత్తూరు | శ్రీ ఎ. నారాయణశెట్టి, జనాబ్ సబ్జర్ ఖాన్ |
| 2. కాళ్వటిసగర్ | " | శ్రీ డి. కృష్ణన్ |
| 3. బెల్లూరు | నెల్లూరు | శ్రీ కె. జనార్దనశెట్టి |
| 4. కనకనరసాపురం | చిత్తూరు | శ్రీ వి. తిమ్మయ్యరాజు |
| 5. రొంపిచెర్ల | " | శ్రీ ఎం. రాధాకృష్ణన్ |
| 6. కడమూర్పేట | " | |

మేనేజరు,
ఆంధ్రపత్రిక.






క్రొత్తరకములైన హై-మైలర్ ట్రాక్షన్

గుడ్‌ఈయర్



## దక్షిణ రైల్వే

### మద్రాసు నగర దక్షిణప్రాంతములోని సహాయ సర్వీసులు:

మద్రాసునగర దక్షిణప్రాంతములోని సహాయ సర్వీసులనే ప్రజలకు చేయు ఛార్జీలు 1959 యేప్రిల్ 15వ తేదీనుండి సవరింపబడును. వివరములు కావలసిన వారు, ఆయాస్టేషన్ సూపరింటెండెంట్లు లేక స్టేషన్ మాస్టర్లు లేక బుకింగ్-ఆఫీసుల ఛార్జీలోనుండే గుమాస్తాలు లేక రాయపురమందలి డివిజనల్ సూపరింటెండెంటు మద్రాసు, చీఫ్‌కమర్షియల్ సూపరింటెండెంటు, దక్షిణ రైల్వే, మద్రాసు-3, లేక శ్రీ రామ విలాస్ సర్వీస్ (ప్రైవేట్) లిమిటెడ్, మౌంట్‌రోడ్, మద్రాసు-2 వారినుండి గాని పొందవచ్చును.

మద్రాసు, 30-3-59. } చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.




## గంటల పంచాంగం

విలంబనామ సం॥ ఫాల్గున బ॥ దశమి 1959 సం॥ ఏప్రిల్ 2 గురువారం
సు॥ దశమి రా 2-52 ఉ 10-11
వర్జ్యం 14-16 ల 15-54 కు.
బ॥ ఏకాదశి ఏప్రిల్ 3 శుక్రవారం
సు॥ ఏకాదశి రా 3-11 శ్రవణం 10-44
వర్జ్యం 14-55 ల 16-35 కు.

ఉత్తర కొరియా యుద్ధనౌకలు తన మరియొక నౌకపై యుద్ధనౌకలు తన మరియొక నౌకపై కాల్పులు జరిపి నేలమట్టము చేశాయని ఉత్తర కొరియా పత్రికలు వెల్లడి (మహాభారతము)

విలంబనామ సం॥ ఫాల్గున బ॥ దశమి

గురువారం

## శిస్తు సంస్కరణలు

ప్రస్తుతం రాష్ట్రంలో భూమి శిస్తు విధిస్తున్న పద్ధతులు చాలా పాతవే. పాతకాలపు నాటివనే గాకుండా శీఘ్ర గమనంతో అమలుజరుపుతున్న భూస్వామ్య సంస్కరణల దృష్ట్యా కూడా వీటిని కాలోచితంగా సంస్కరించవలసిన అగత్యం వున్న మాట నిజం. తక్కువగావున్న ఇనాముల భూమి శిస్తును రైత్వారీ భూముల శిస్తు స్థాయికి మార్చిన రాష్ట్రప్రభుత్వం రకరకాలుగావున్న రైత్వారీ భూమి శిస్తు విధానాలను కూడా సంస్కరించాలని తలపెట్టడం సమంజసమైన విషయమే. సంస్కరణలు ఎంతవరకు అవసరమో, వాటి స్వరూప స్వభావాలు ఏవిధంగా వుంటే బాగుంటుందో చెప్పి తగిన సిఫార్సులు అందజేయడానికి అనుభవజ్ఞులైన అయిదుగురు సభ్యులతో ఒక సంఘాన్ని రాష్ట్రప్రభుత్వం నియమించింది. రెవెన్యూ బోర్డు సభ్యులు శ్రీ అనంతరామన్ దీనికి అధ్యక్షులు. ఈ సంఘం పరిస్థితులను సమగ్రమంగా పరిశీలించి మూడు నెలల క్రితం అందజేసిన నివేదికాంశాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాలుగురోజుల క్రితం ప్రకటించింది.

ఇప్పుడు విధిస్తున్న భూమి శిస్తుకు ప్రత్యామ్నాయంగా మరేవిధమైనపన్నులనూ విధించడానికి వీలుండదనీ, ఒకవేళ విధించినా ప్రయోజనం శూన్యమేననీ ఈ పరిశీలకసంఘం స్పష్టపరిచింది. మక్తాలమీద గాని, భూమి విలువమీదగాని నూటికి ఇంత చొప్పున అని పన్ను వేయడానికి కూడా వీల్లేదని వీరు అభిప్రాయపడ్డారు; వ్యవసాయ ఆదాయపు పన్ను విధించడం ఆచరణ సాధ్యంకాదన్నారు; భూమిశిస్తుకు ప్రత్యామ్నాయంగా కాకపోయినప్పటికీ, వ్యవసాయ ఫలసాయాల ద్వారా వచ్చే రాబడిమీద కొన్ని రాష్ట్రాలు ఇప్పటికే ఆదాయపు పన్ను విధిస్తున్నవి; ఆంధ్రలో పరిస్థితులు ఇందుకు అనుకూలమైనవి కావని చెప్పడానికి ముందు ముందు రానున్న భూస్వామ్య సంస్కరణలే కారణమై వుండవచ్చు.

ఇన్నాళ్లు అసేకరూపాలలో రైతులు భూమిశిస్తు చెల్లించవలసి వస్తున్నది; నీటి తీరువ, నీటి తీరువపై సర్ ఛార్జి, వాణిజ్య పంటలపై పన్ను, విద్యాభివృద్ధి సెస్సు మొదలైనవే ఇందుకు ఉదాహరణలు. బహువిధాలుగా నున్న ఇన్ని పన్నులు ఒకే రైతుమీద విధించడం భావ్యంకాదనీ, వీటన్నిటినీ క్రోడీకరించి ఒకే రకమైన పన్నును ఏకమొత్తగా విధించడం మంచిదనీ సంఘం చేసిన సిఫార్సు గమనించదగినది. దీనివల్ల పరిపాలనా వ్యయంకూడా తగ్గుతుంది. వాణిజ్య పంటలమీద జేసే పన్ను రద్దుచేసి వాణిజ్య ఫలసాయాల ద్వారా తయారయ్యే పదార్థాలమీద కొనుగోలు పన్నువిధిస్తే సరిపోతుందన్నది మరొక సిఫార్సు. విద్యాభివృద్ధి సెస్సు అనే పేరుతో రైతులపై పన్నువిధించే పద్ధతిని విచారణసంఘం ఖండించింది. విద్యాసౌకర్యాలవల్ల ప్రయోజనం పొందేది సెస్సు చెల్లించే రైతుకుటుంబాలు మాత్రమే కాదు; తదితరులకు కూడా అది ఉపయోగపడుతున్నప్పుడు రైతులపైనే ఈ పన్ను విధించడం ఏమాత్రం సమర్థనీయమైన విషయంకాదు. పైగా, విద్యాసౌకర్యాల వ్యాప్తికి, అభివృద్ధికి ఎంత ఖర్చయినా భరించవలసిన బాధ్యత ప్రభుత్వానిదే. వీనికి రైతులవద్ద ప్రత్యేకంగా పన్ను వసూలుచేసేపద్ధతి ఎంత త్వరగాపోతే అంత మంచిది. రైతులవద్ద శిస్తువసూళ్లు సంక్రాంతి పండుగ వెళ్లిన తర్వాతే జరగాలిగాని అంతకు ముందు వసూలుచేయకూడదనే సలహా కూడాఉపయోగకరమైనట్టిదే. భూమిశిస్తు భూమిసారాన్ని బట్టి విధించాలిగాని, దానికి నీరు అందించే జలాధారాన్ని బట్టి వుండకూడదన్నది అతిప్రధానమైన సూచన. కోట్లకొద్దీ ధనం వెచ్చించి నిర్మించిన ప్రాజెక్టు క్రింది భూమి అయినా దాని సారాన్నిబట్టి మాత్రమే ఫలసాయం ఇసుందనే విషయం విస్మరించరాని దీ. క్రమక్రమంగా భూసారం తగ్గిపోయి విపరీతమైన ధరలకు కొనే రసాయనికపు ఎరువులపై ఆధారపడుతున్న ఈ రోజుల్లో శిస్తువిధించడానికి భూమిమీద వచ్చే నికరాదాయం ప్రాతిపదికగా తీసుకోవడమే ఉత్తమమైన పద్ధతి.

కేవలం వర్షాధారమైన చెరువులక్రింద సేద్యం చేసే భూములకు, నిజాం సాగర్ లాంటి ప్రాజెక్టులక్రింద సాగుజేసే భూములకు తెలంగాణాలో ఒకే రకమైన భూమిశిస్తు విధించడం జరుగుతున్నది. ప్రతి ఎకరానికి దాదాపు ఇరవై రూపాయల శిస్తుచెల్లించే భూములు కూడా లేకపోలేదు. అనంతరామన్ సంఘం సిఫార్సులు తెలంగాణా రైతుల ఈశిస్తుభారం తగ్గించడానికి ఎంతవరకు సహాయపడతవో చెప్పలేము.

భూమిశిస్తు సంస్కరణలను వేటిని తలపెట్టినప్పటికీ స్వల్పభావనతే జీవనాధారంగా గల సన్నకారురైతులను మినహాయించనిదే ఆ సంస్కరణలు సమగ్రమైనవని అనిపించుకోవు. సిఫార్సులలో ఈ ప్రసక్తి లేకపోవడం విచారకరమైన విషయం. ప్రభుత్వం ఈ సంస్కరణలను మరింత క్రమబద్ధం చేస్తుందనీ, త్వరలో అమలుపరచడానికి ఉపక్రమిస్తుందనీ ఆశిస్తున్నాము.

## సోషలిస్టుపార్టీ నూతన కార్యవర్గం

హైదరాబాద్, ఏప్రిల్ 1: ఆంధ్రప్రదేశ్ సోషలిస్టుపార్టీ మార్చి 28, 29 30 తేదీలలో సికింద్రాబాదులో సమావేశమై ఈ మధ్యనవారిని మూతన కార్యవర్గంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు-శ్రీ బి. రత్నసభాపతి, కార్యదర్శి-శ్రీ బి. సత్యనారాయణ రెడ్డి, సభ్యులు-శ్రీయుతులు కె. సుబ్బరామరెడ్డి, జి. సుబ్బాయుడు, డి. దశరథరామ రెడ్డి, రంగాజన నాగేశ్వరరావు, సి.హెచ్. కేలప్పన్, సి.హెచ్. వెంకటేశ్వరరావు, వెంకటరెడ్డి, మకుందరెడ్డి, వెంకటేశ్వరరావు, గోపాలరావు, లక్ష్మిరెడ్డి, సాంబమూర్తి, మైసయ్య, నరసింగరావు, బద్రి విఠల్ పిట్టి, రఘువీరరావు, గోస్వామి, శుక్ల యత్తి.

## శ్రీహరికోటప్రాంతాలను షెడ్యూల్డ్ ప్రాంతాలుగా ప్రకటించాలి

### దేశీయాంగమంత్రి పంత్‌కు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 31:— నెల్లూరుజిల్లా సూళ్లూరుపేట, గూడూరు తాలూకాలలోని కొన్నిప్రాంతాలను షెడ్యూల్డు ప్రాంతాలుగా ప్రకటించి వాని అభివృద్ధికి కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రతినిధివర్గం ఒకటి దేశీయ వ్యవహారాలమంత్రి శ్రీ పంత్‌ను కోరారు.

ప్రతినిధివర్గంలో సర్వశ్రీ ఆర్.ఎల్. రెడ్డి బి. అంజనప్ప, నెల్లూరుజిల్లా కృషికార్ సమితి కార్యదర్శి శ్రీ ఇ వేణుగోపాలరెడ్డి వున్నారు.

వీరు దేశీయ వ్యవహారాల మంత్రికి ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

"శ్రీహరికోట, వెంకాట్, ఇరకల, పేరూరు అతంతిప్ప, రతంచేడు కుదిరి, కరిది మీంజూర్ దివులలో సుమారు వంద గ్రామాలు 6ర వేల జనాభాగలిగిన ప్రాంతం అన్నివిధాల వెనుకబడి వుందని" విజ్ఞప్తిలో తెలియజేశారు.

పటాస్కర్ తీర్పునను సరించి ఆంధ్ర-మద్రాసు సరిహద్దుల నిర్ణయం బిల్లును బడ్జెటు సమావేశంలోనే ప్రతిపాదించి సాధ్యమైనంత త్వరగా అమలు జరపాలని మరో విజ్ఞప్తిలో శ్రీ నెల్లూరు పాలరెడ్డి, శ్రీ అంజనప్ప కోరారు.

## అణువిద్యుత్ కేంద్రాలు

### ఏర్పడుతవని నెహ్రూ సూచన

న్యూఢిల్లీ, మార్చి 31: ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న రెండవ అణువిద్యుత్ ఉత్పాదక కేంద్రం కాకదేశంలో ఇంకా చాలానే నిర్మించనున్నట్లు ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

రెండవ అణువిద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రం నిర్మించవలసిన అవసరం ఉన్నదా అని శ్రీ ఉస్మాన్ అలీఖాన్ ప్రశ్నించగా శ్రీ నెహ్రూ పైవిధంగా చెప్పారు.

ఈ రెండవ కేంద్రానికి అవసరమైన భారోదకాన్ని (హెవీ వాటర్) విదేశాలనుంచి దిగుమతి చేయవలసి ఉన్నదని శ్రీ విభూతి మిశ్రా ప్రశ్నకు సమాధానంగా శ్రీ నెహ్రూ చెప్పారు. అయితే ఆ కేంద్రానికి అవసరమైన ఇతర పరికరాలు అన్నీ దేశంలోనే లభ్యం అవుతాయి, దేశంలో తయారు చేయవచ్చునని ఆయన అన్నారు.

రెండవ అణువిద్యుత్ ఉత్పత్తి కేంద్రం భవనం నిర్మాణం ఇప్పుడే ప్రారంభమైనదని, ఈ ఏడాది మధ్యలో పూర్తి అవుతుందని విదేశాంగ వ్యవహారాలశాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాదత్ అలీఖాన్ అంతకు ముందు తెలియపరిచారు. అప్పటికి యంత్రపరికరాలు అన్నీ తయారుచేసి పరీక్షించడం పూర్తి అవుతుంది. భవనం నిర్మాణం పూర్తిఅయిన మూడు నెలలకు అణువిద్యుత్ ఉత్పత్తి కేంద్రం పని చేయడం ప్రారంభిస్తుంది.

భారోదక, యురేనియం, గ్రాఫైట్ కొనుగోలుకు ఆయ్యేఖర్చుగాక ఈ కేంద్రం నిర్మించడానికి సుమారు 25 లక్షల రూపాయలఖర్చు అవుతుంది.

## సంగీత అకాడమీ బహుమతులు

### అశోక్‌కుమార్ సత్యజిత్ రాయ్ ప్రభృతులకు

న్యూఢిల్లీ, మార్చి 30: సంగీత నాట్య నాటక సినీచిత్రాలలో ఉత్తమ కళాకారులకు సంగీత నాటక కళా పరిషత్తు ఏటా ఇచ్చే బహుమతులను ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేడు బహూకరించారు.

బహుమతి గృహీతలు: శ్రీయుతులు జహంగీర్ ఖాన్ (తబ్లా వాద్యం) కృష్ణరావ్ శంకర్ పండిట్ (హిందూస్థానీ గాత్రం), కుంభకోణం రాజమణిక్కం పిళ్లై (కర్నాటక్ వయోలిన్), జి. ఎన్. బాలసుబ్రహ్మణ్యం (కర్నాటక్ గాత్రం), సుకేజార్ ప్రసాద్ కథక్ నృత్యం), మైలాపూర్ గౌరీ అమ్మ (భరత నాట్యం), పమ్మల్ సంబంధ మొదలియార్ తమిళ నాటక రచయిత, నటుడు) శంభుమిత్ర (బెంగాలీ స్టేజి నటుడు) అశోక్‌కుమార్ సినీమా నటుడు) సత్యజిత్ రే ఫిలిమ్ డైరెక్టర్) సంగీతపాటకు శాలువ స్వర్ణకంకణము, సనదు, నాట్యకారులకు సరిగ ఉత్తరీయము స్వర్ణకంఠహారము, సనదు, యితర కళాకారులకు సరిగఉత్తరీయము స్వర్ణపత్రము, సనదు బహూకరించారు.

## 'స్వాతంత్ర్య నిధి'

### ఆఫ్రికా ప్రజాపరిషత్తు నిర్ణయం

సైరోబీ, మార్చి 30: ఘనా రాజధాని నగరమైన ఆక్రాలో యిటీవల ప్రప్రథమంగా సమావేశంజరిపిన అఖిల ఆఫ్రికా ప్రజాపరిషత్తు 'స్వాతంత్ర్య నిధిని' సేకరించటంకోసం వచ్చేనెలలో ప్రపంచవ్యాప్తంగా ఒక ఉద్యమాన్ని ప్రారంభిస్తుందని కెన్యా ఆఫ్రికా నాయకుడు యీ పరిషత్తు అధ్యక్షుడు అయిన శ్రీటామ్‌బోయా నేడిక్కడ తెలియజేశారు.

ఏప్రిల్ 15వ తేదీ 'ఆఫ్రికా స్వాతంత్ర్యదినం'గా పరిగణించ బడుతుందనీ స్వాతంత్ర్యనిధికి అబిరోజున, న్యూయార్క్‌లో అంకురార్పణ జరుగుతుందనీగూడా వీరన్నారు.

## సైప్రస్ సమస్యలపై సలహాసంఘం

### వెంకారియోస్ ప్రకటన

సైప్రోసియా, మార్చి 30: వచ్చే ఫిబ్రవరినాటికి సైప్రస్ రిపబ్లిక్‌గా అవతరించే ముందు, యీ మధ్యకాలంలో ఉత్పన్నమయ్యే సమస్యలను పరిశీలించి, తగు సలహా యివ్వటంకోసం, సైప్రియట్ గ్రీకులతో ఒక సంప్రదింపుల సంఘాన్ని త్వరలో నియమిస్తానని, ఆర్చిబిషప్ మెకారియోస్ నేడు ప్రకటించారు.

ఇందులో 50 మంది సభ్యులుంటారనీ, వీరిని నిపుణులు నియమిస్తారనీ వీరన్నారు.

## శ్రీ వి. బి. రాజుకు కార్యదర్శిత్వం

### శాసనపరిషత్తులో కాళోజీ ప్రసక్తి

### ముఖ్యమంత్రి అభ్యంతరం

హైదరాబాదు, మార్చి 31: ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తులో ద్రవ్య స్వీకరణబిల్లుపై చర్చ సందర్భమున శ్రీ కాళోజీ నారాయణరావు కాంగ్రెసు పార్టీ ప్రస్తావన తీసుకొనిరాగా ఉపాధ్యక్షుడు శ్రీ జి. యస్. రాజు పార్టీ విషయాలనుగూర్చి మాట్లాడకూడదని చెప్పారు.

మంత్రి సమాధానం ఇచ్చినతరువాత శాసనపరిషత్తు ద్రవ్య స్వీకరణబిల్లును ఆమోదించారు. (మంత్రిగారి సమాధానం నిన్ననే ప్రకటించాం.)

శ్రీ కాళోజీ నారాయణరావు ఇల్లా చెప్పారు: "యన్. జి. ఓలకు సహాయం చేయడంలో జాప్యం అవుతోంది. ప్రభుత్వం కేవలం ప్రతిష్టకోసం ప్రాకులాడుతోంది. పేకమిండలోను, పబ్లిక్ అకౌంట్సు కమిటీలోనూ కమ్యూనిస్టు నాయకుడు సుందరయ్యను పుండుమని ప్రభుత్వమే కోరింది. మరి అలాంటప్పుడు ఉద్యోగులు రాజకీయ నాయకులవద్దకు వెళ్లితే ఆక్షేపణ ఏమిటి? పైసలు లేవని చెప్పండి. రాజకీయనాయకుల సంగతి చెప్పటం నైతికంగా బాగుండలేదు.

ఎన్నిక న్యాయస్థానం రాజుగారి సభ్యత్వం రద్దు అయిందని చెప్పడంతో ఆయనకు మంత్రిత్వం పోయింది. కాని రాజీనామా అంగీకరించ లేదని చెప్పి హైకోర్టువారి తీర్పు వచ్చేదాకా ఆయన మంత్రిగా ఉన్నారు. ఆయన సభ్యత్వం సక్రమంగాదని హైకోర్టు తీర్పుఇచ్చాక వారం తిరుగక ముందే కాంగ్రెసుపక్ష కార్యదర్శిగా వేసుకున్నారు."

ముఖ్యమంత్రి. గౌరవ సభ్యుడు కాంగ్రెసు పక్షానికి సలహా చెప్పవలసిన నైతిక స్థాయి కలిగి లేరు. సలహా చెప్పనవసరం లేదు.

ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రాజు: ముఖ్యమంత్రి చెప్పిన అభ్యంతరం సబబుగానే వుంది. గౌరవ సభ్యుడు పార్టీ విషయాలను గూర్చి మాట్లాడనక్కర్లేదు.

శ్రీ వై. ఎస్. రావు: ఇతర పార్టీలపై ఆరోపణలు చేసినప్పుడు అధికారములో ఉన్న పక్షంపై కూడా ఆ ఆరోపణలు చేయడం పార్లమెంటరీస్వాతంత్ర్య సాంప్రదాయం. కొన్ని అకృత్యాలు చేశాడని హైకోర్టు తీర్పు ఇచ్చింది కనుక ఈ సంగతి చెప్పవలసి వచ్చింది.

ఉపాధ్యక్షుడు: మీరు చెప్పేది సరికాదు. పార్టీకి సంబంధించిన విషయాలు ఇక్కడ తేనవసరం లేదు.

శ్రీ కాళోజీ: ఇక్కడ వుండే ప్రభుత్వానికి కాంగ్రెసుతో సంబంధం లేకపోతేనే నా సంగతి మాట్లాడదలచు లేదు. ప్రభుత్వం వారు దుబారాచేసే శక్తిని తగ్గించుకోవాలి.

శ్రీ ఎస్. గోవిందరాజులునాయుడు. దేశంలో వుండే సిరిసంపదలను చెందుకోవాలని అందుకు అన్ని పక్షాలవారు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇల్లా సమాధానం ఇచ్చారు: "శ్రీ కాళోజీ చర్చలో ఎందుకు జోక్యం చేసుకున్నారో విచారంగా వుంది. వారు న్యాయశాస్త్రం కోత్తగా చదువుకోవలసి వచ్చేటట్లు వుంది. ప్రభుత్వం దుబారా తగ్గించుకోవటానికే యత్నం చేస్తోంది. బసవరాజుగారంటే కాళోజీ అంత ఈర్ష్య ఎందుకు ప్రకటించారో బోధపడం లేదు.

శ్రీ కాళోజీ: ఆయన నాకు చాలా మిత్రులైనవారిలో ఒకరు.

అటువంటి మిత్రులనుండి దేవుడు రక్షించాలని మంత్రి అన్నారు. ఎన్నికల్లో ఓడుదుడుకులు వస్తూవుంటాయని ఈ ఒడుదుడుకులవల్ల ఒక వ్యక్తి యొక్క ప్రతిభను, సేవను కోల్పోవడం మంచిదికాదని రాజుగారి సేవ కాంగ్రెసు లభించినంగుకు సకతోషిస్తున్నామని మంత్రి చెప్పారు. బిల్లులను సభవారు ఆమోదించారు.

## సింహళ విమాన సంస్థ సర్వీసుల రద్దు

### వైమానికుల సమ్మె కారణం

కొలంబో, మార్చి 31: వైమానికులు ఆకస్మికంగా సమ్మెచేసిన కారణంచేత సింహళ విమాన సంస్థ (ఎయిర్ సిలోన్) నేడు దేశంలోని విమాన సర్వీసులను, భారతదేశానికి ఉన్న సర్వీసులను రద్దు చేసినది.

ప్రభుత్వ యాజమాన్యం క్రింద ఉన్న ఈ సంస్థలో ఈలాంటి సమ్మె జరగడం ఇదే మొదటిసారి. 11 మంది పైలట్స్ ఈ సమ్మెలో పాల్గొంటున్నారు.

ఉద్యోగ పరిస్థితులకు సంబంధించిన కోరికల విషయంలో పైలట్స్‌కు, సంస్థ అధికారులకు జరుగుతున్న రాయబారాలు నిన్న అపరాహ్ణం భగ్నమైనవి. ఈవేళ ప్రభుత్వ కార్మికశాఖ అధ్వర్యాన తిరిగి సంభాషణలు సాగుతున్నవి.

సమ్మె సాగినంతకాలం దేశంలోని సర్వీసులు, ప్రాంతీయ సర్వీసులు రద్దు అయిఉంటాయని, అయితే దచ్చి కె. ఎల్. ఎమ్. సంస్థతో సహకరించి నడుపుతున్న సర్వీసులకు మాత్రం అంతరాయం వుండదని విమానసంస్థ ప్రతినిధి చెప్పారు.

# భారతీయ విమానదళం సాధించినప్రగతి

భారత వైమానికదళం తన 26వ ఏట శీఘ్రగతిని అభివృద్ధిచెందింది. ఈ సంవత్సరంలో పునస్వ్యవస్థీకరణ కార్యక్రమంలో ప్రథమదళ పూర్తి అయింది. విమాన దళాన్ని సుసజ్జీకరించడం, కొత్తగా సేకరించిన జెట్ విమాన బలాభివృద్ధి కార్యక్రమం కూడా సంతృప్తికరంగా సాగింది.

వీటికి తోడు వైమానికశాఖ రక్షణ సామగ్రిని పెద్ద ఎత్తున ఉత్పత్తిచేసే నిలవచేయడం ప్రారంభించింది.

ధ్వనినిమించిన వేగంతో ప్రయాణం చేసే జెట్ విమానాలతో వైమానిక శాఖను సజ్జీకరించే కార్యక్రమం రెండు మూడేళ్ళ నుంచీ ముమ్మరంగా సాగుతోంది. నిజానికి 1948 లోనే వైమానిక దళంలో జెట్ విమానాలు ప్రవేశపెట్టబడ్డాయి. జెట్ విమానంయొక్క ప్రాశస్త్యం ఇంకా నిరూపితంకాకపూర్వమే ఇండియా బాంబైర్ విమానాలను సంపాదించి ఆసియాలోని ఇతరదేశాలకు మార్గదర్శకం అయింది. శీఘ్రగమనం యొక్క ప్రాముఖ్యాన్ని గుర్తించిన మన వైమానికదళం కొత్తగా అవతరించిన జెట్ యుగానికి సుస్వాగత మిచ్చినది. ఒక దశాబ్దంలో పది జెట్ విమానాలు మానవుని అంతరిక్ష సామ్రాజ్యం యొక్క పరిధులను విస్తరింపజేశాయి.

## జెట్ వైమానికదళం

బాంబైర్లను ప్రవేశపెట్టిన 5 ఏళ్లకు జెట్ వైమానిక దళంలో తూఫానీలను గూడా చేర్చడం ప్రారంభించారు. కొన్ని నెలల క్రితం మిస్టరీస్, హంటర్సు, కాన్బెరాస్, వైక్కౌంట్స్ మొదలైనవి తెప్పించి వైమానికదళాన్ని పూర్తిగా జెట్ విమానాలమయం చేయడం సాగించారు. తమ కార్యక్రమానికి తోడుగా, ఇండియాలోధ్వనిని మించిన వేగంతో పయనించగల నాట్ జెట్ విమానాన్ని ఉత్పత్తి చేయడానికి ఒక పథకం వేశారు.

జెట్ రాకతో పిస్టన్ ఇంజను విమానాలలో బదులు జెట్ విమానాలలోనే సిబ్బందికి శిక్షణ యివ్వడం ప్రారంభించవలసి వచ్చింది. వైమానిక దళం తాలూకు విమానయానసిబ్బంది శిక్షణ సంస్థలను అన్నిటినీ, పునర్వ్యవస్థీకరించి యుద్ధతంత్ర శిక్షణ విధానాన్ని కూడా ఆమూలాగ్రంగా సవరించడం అవసరం అయింది. జెట్ యుగం అవతరణతో భారత వైమానిక దళం సాంకేతిక సిబ్బంది శిక్షణ విధానం కూడాపూర్తిగా మారిపోయింది.

నిజానికి వైమానిక దళంలో జెట్ యుగం ప్రభావానికి లోనై మార్పు పొందని శాఖ అంటూలేనే లేదు. శరవేగంతో రోదసిలో ప్రయాణం చేసేటప్పుడు ఉత్పన్నమయే కొన్ని సమస్యలను పరిష్కరించడానికి విమానయాన వైద్యశాఖ ఒకటి ఉంది. ఈ వైద్యశాఖ కూడా మార్పు చెందింది.

హైదరాబాదులోని వైమానిక దళ స్థావరంలో ఆధునికావసరాలకు అనుగుణంగా ఒక జెట్ శిక్షణశాఖ, ఒక ప్రత్యేక రవాణా శిక్షణశాఖ ఏర్పాటు చేయబడ్డాయి. 18 నెలలుగాక రెండేళ్ల పాటు పాగే విమానయాన శిక్షణ తరగతులు కూడా ఏర్పాటు చేయబడ్డాయి.

## సహాయదళం

సహాయ వైమానిక దళంలోని ఢిల్లీ, మద్రాసు పటాలాల తాలూకు వైమానికులు సాంకేతికసిబ్బంది రెండేళ్ళశిక్షణ పూర్తిచేశారు. ఈరెండు పటాలాలకు త్వరలోనే జెట్ విమానాలను సమకూర్చడం అవుతుంది. ఈ పటాలాలు గూర్ఖాదళ రక్షణలో మామూలు వైమానిక దళానికి అండదండలుగానిలిపి పనిచేస్తాయి. ఈ సంవత్సరంలో జాతీయ సైనిక విద్యార్థిదళం తాలూకు వైమానికశాఖగూడా అభివృద్ధిచెందింది. ఇంతవరకు విద్యార్థి సైనికులకుమాత్రమే పరిమితమైన గ్లయింగ్ యిప్పుడు యీ దళంలోని బాలికా విభాగం గూడా అభ్యసించవచ్చును.

ప్రధానమంత్రి చెప్పినట్లు మన వైమానికదళం దేశంలో ఉత్పాతాలు సంభవించినప్పుడు సాహాయ్యాన్ని సహాయాన్ని ప్రజలకు అందజేస్తుంది" నిరుడు మనం పంజాబ్‌నుంచి పిలుపురాగానే మన వైమానికదళం పరుగునవెళ్ళి ఆర్తిని అవసరంచదడానికి తోడ్పడింది. సింధ్‌లో వరద బాధిత ప్రాంతాలలో 15 రోజులపాటు మన వైమానికదళం సహాయ కార్యకలాపాలు సాగించింది. సుమారు 10 లక్షల పౌన్ల సరఫరాలను అందజేసింది.

## మొదటి విమానం

కాన్పూరులోని భారతీయ వైమానిక దళం సంరక్షణ కమాండు తాలూకు పరిశోధనా అభివృద్ధి కేంద్రం బహుళ ప్రయోజనాలకు పనికివచ్చే హైకమ్యూనికేషను విమానం ఒకటి రూపొందించింది. ఈ విమానాన్ని కొన్ని వారాల క్రితం జయప్రదంగా ప్రయోగించి చూశారు. ఈ విమానంలో నాలుగుసీట్లు వుంటాయి. ఇటువంటి విమానాన్ని ఇండియాలో తయారుచేయడం ఇదే ప్రథమం. ఈవిమానానికి డిజైనుతయారు చేసి మొట్టమొదటిసారిగా యీ విమానాన్ని నడిపించిన ఏరీ కమొడోర్ హర్జిందర్ సింగ్ యిలా అన్నారు:

"వైమానికదళం అంతిమంగా స్వయం పోషకత్వాన్ని సాధించగలదని రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమేనన్ ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు. మనం సాధించిన విజయం ఆయన విశ్వాసాన్ని సార్థకపరుస్తోంది. వైమానికదళ సాంకేతికులకు దీనితో ఆత్మవిశ్వాసం ఉత్సాహం పెచ్చు పెరిగాయి."

పై పెప్పిన విజయానికి తోడు యిటీవలనే హిందూస్థాన్ ఏర్ క్రాఫ్ట్ (ప్రైవేటు) లిమిటెడ్‌లో మొదటిసారి ఏదో ఇంజను తయారైంది. స్వదేశంలోని వైమానిక పరిశ్రమ పురోగతిలో ఇవి ప్రముఖఘట్టాలు. వైమానిక దళానికీ, పౌర విమాన యానానికీ గూడా ఇవి ఎంతో దోహదం చేస్తాయి. అవడిలో ఇటీవల ఆటో రిక్షాయేలర్సు మరమత్తులు సాగుతున్నాయి. ఇది గూడా మన వైమానికదళ సాంకేతికుల నైపుణ్యానికి మరో నిదర్శనం. రక్షణమంత్రి యీ కార్యక్రమాన్ని ఇటీవల ప్రశంసించి వున్నారు.

సాయుధ సైన్యాల సర్వోన్నతాధిపతి అయిన రాష్ట్రపతి మొన్న ఫిబ్రవరిలో పాలంలోని వైమానికదళ స్థావరాన్ని 3 గంటలసేపు సందర్శించారు. ఆ సందర్భంలో ఆయన ఇలా అన్నారు:

వైమానికదళ సభ్యులైన మీకు మన రక్షణ వ్యవస్థలో చాలా ప్రముఖస్థానం ఉంది. "దేశరక్షణ చాలా వరకు మీపైనే ఆధారపడిఉంటుంది. అనతి కాలంలోనే మీరు ఉన్నతమైన సంప్రదాయాలను నెలకొల్పగలిగారు. యుద్ధరంగాలలోనేగాక పౌరరంగంలో గూడా మీరు అమూల్యమైన సేవాసహాయాలు చేశారు. యావద్దేశమూ అన్ని తరగతుల ప్రజలు ఇందుకు మిమ్మల్ని ప్రశంసిస్తున్నారు. మేము మీమీద ఆధారపడిఉన్నాము. గతంలోలాగే భవిష్య వృత్తులోకూడా మీరు మీ పేరు నిలబెట్టుకోగలరని మీరు నిర్మించిన సంప్రదాయాలు ముమ్మందు మరింత ఉజ్వలమైనవిగా రూపొందగలవని విశ్వసిస్తున్నాను."

రాష్ట్రపతి యీ పదవాలు వైమానిక దళానికి ఉత్తేజకరంగాను ప్రోత్సాహకరంగాను ఉన్నాయి. ఈ అంతర్గ్రహయాన యుగంలో 26 ఏళ్లు నిండ వయస్సుగల్గిన మన వైమానికశాఖ ఎన్నో గురుతర బాధ్యతలను నిర్వహించవలసి ఉన్నదని ఇందువల్ల స్పష్టం అవుతోంది.

ఏర్ మార్షల్ ఎస్. ముఖర్జీ మరో వాలుగేళ్ల పాటు వైమానికశాఖాధిపత్యాన్ని వహించగలరని యీ సంవత్సరంలో ప్రకటించబడినప్పుడు, వైమానికశాఖ యావత్తూ హృదయపూర్వకంగా హర్షించింది.

## భారత విమాన బలాల దేశసేవ

రక్షణశాఖ ఉపమంత్రి సర్దార్ సుర్జిత్ సింగ్ మజీథియా పంపిన సందేశంలో ఇలా ఉంది:-భారత వైమానికదళం దేశసేవకై తన జీవితాన్ని అంకితం చేసుకున్నది; ఈ దళం చరిత్రలో మరొక సంవత్సరం కడిచిపోయింది. ఈ సంవత్సరంలో కడించిన అనుభవంతో అది మరింత అరితేరి పరిపాకం చెందింది. మన కొత్త విమానాలు ఆకాశంలో విహరిస్తుంటే చూడడానికి ఎంతో ముచ్చటగా ఉంటుంది; కొనగా మనం సాధించిన విజయంతో సంతృప్తిపడి స్థబ్ధత్వం చెందగూడదు; ఇంకా ఎక్కువగా కృషిచేయవలసిఉంటుంది. వైమానిక దళంలోని అన్ని తరగతుల సిబ్బందికి నా శుభాకాంక్షలు తంపుతున్నాను. ముఖ్యంగా విమానాలను సుతక్కువ చేస్తూ, అవి ఆకాశంలో విహరించడానికి పాదనభూతులౌతున్న సిబ్బందికి నా శుభాకాంక్షలు."

రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కె. వరదరామయ్య తన సందేశంలో ఇలా రాశారు: "ఈవైమానిక దళోత్సవం మండ్రాస, ఈ శాఖలోని అన్ని తరహాల సిబ్బందినీ, వారు ప్రదర్శిస్తున్న సామర్థ్యానికీ, దేశభక్తికీ, ఐక్యతకూ, స్ఫూర్తికీ అభినందించగోరుతున్నాను. భారతీయ వైమానికదళంచేసిన సేవ అవశ్యమైనది. అది దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను."

# లేఖలు

## గ్రామాలలో వైద్యుల చిక్కులు

ఆర్యా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామవైద్యశాలలకు తగినంత మంది జి. సి. పి. యం., యల్. పి. యం. అర్హతగల వైద్యులు దొరకనందున ఆయుర్వేద పట్టభద్రులను 1946 నుంచి తాత్కాలిక వైద్యులుగా తీసుకొనుచున్నారు. వీరి ఉద్యోగములు ఇంత వరకూ ఖాయంచేయలేదు. పైగా వీరిని ఎప్పుడైనా ఒక యల్. పి. యం. లేక జి. సి. పి. యం వైద్యులు దొరికినపుడు కనీసము సీనియారిటీనైన చూడక తీసివేస్తున్నారు. వీరికి నెలకు 1కి రూ 65 సబ్‌సిడీ ఇస్తున్నారు. వీరికి ఇంక్రిమెంట్సుగాని కరువుభత్యము గాని లేదు. అయితే ప్రభుత్వం వీరిని ఉదయంపూట వైద్యశాలలో పనిచేసి మిగతా కాలంలో ఇతరత్రా వైద్య వృత్తి చేసుకోవడానికి అనుమతించినారు. గాని గ్రామములోని ప్రజలు పెద్దమనుషులు, ఆంధ్ర నాయకులు కూడ, యీసిద్ధాంత ప్రాముఖ్యాన్ని ఆమోదించినట్లు తోస్తోంది.

# పరిశ్రమలకు ముడిపదార్థాల దిగుమతి

## ఏడాదిపాటు అమలులోవుండే లైసెన్సు లివ్వాలని నిర్ణయం

### ఏప్రిల్ మొదలు సెప్టెంబరు వరకూ అనుసరించే దిగుమతివిధానం ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 31: పరిశ్రమలకు కావలసిన ముడి పదార్థాలనుదిగుమతిచేసుకోడానికి 9 మొదలు 12నెలలఅమల్లో ఉండే లైసెన్సులను ఇవ్వడానికి ప్రభుత్వం నిశ్చయించుకుంది.

ఈ ఏర్పాటువల్ల దేశంలోని పెద్దపరిశ్రమలవారికి మంచి వీలు ఏర్పడతాయి. ఉత్పత్తిని గూర్చి మంచి నిర్ణయాలు చేసుకోడానికి, సరసమైన ధరలకు, కావలసిన ముడిపదార్థాలను ఇతరదేశాలలో బేరం చేసుకోడానికి వీరికి యిప్పుడు సులభసాధ్యం అవుతుంది.

తమకూ, ఇంకా కురిగొన్ని చిన్న మార్పులతో కేంద్ర ప్రభుత్వంవారు తమ దిగుమతి విధానాన్ని నేడు ప్రకటించారు.

ఇందులో జరిగిన కురిగొన్ని మార్పులలో కాగి, తుత్తునాగము దిగుమతులను గురించి కురిగొన్ని వినులబాట్లు కల్గిస్తాయి. ఒక 47 వస్తువులకు సంబంధించి, ప్రాతిపదిక వ్యవధిని పొడిగించారు. కొన్ని వస్తువుల విషయంలో కోటాలను పెంచడంకూడా జరిగింది.

పెట్రోలియం కాలుష్య పరిశ్రమలో మార్పు ఏమీలేదు.

ఇప్పుడు కొన్ని కొన్ని సరుకులకు కోటాలను తగ్గించడంలోఉన్న ఆర్థాన్ని అధికారులు ఇట్లా వివరిస్తున్నారు. ఈ తగ్గింపువల్ల కలిసివచ్చే డబ్బుతో మళ్లీ అతకరంగా కావలసిన ఇతర సరుకులను కొనేందుకు వీలుచ్చునని ఉద్దేశించే ప్రభుత్వం ఇట్లాచేసింది. ఇప్పుడు ఏప్రిల్-సెప్టెంబరు కాలంలో దిగుమతులకు ఖర్చుఅయ్యే సరుకు, క్రిందటి లైసెన్సింగు కాలంలో ఎంత అయిందో అంతేగానే (దాదాపుగా) వుంటుంది.

### 53 సరుకులకు కోటాలు హెచ్చింపు

అల్‌కెట్టాన్, ప్రాథమిక పోర్సు పదార్థాలు, గాలేజ పనిముట్లు, హైడ్రో సర్కిటు, గమ్‌అరబిక్, కొక్కులు, రంగులు, తోళ్ళపదును పూతులు, ఫ్లీచింగ్ పౌడరు, పర్వ్ పనిముట్లు మొదలయిన కరి సరుకులను అధికంగా దిగుమతి చేసుకోడానికి వీళ్ళు ఇప్పుడు ప్రభుత్వంనుంచి అర్హులవుతున్నారు. అయితే మామూలుగా యీ సరుకులను దిగుమతి చేసుకుంటున్నవారికి అధిక కోటాలు ఇస్తారు. ప్రభుత్వం అదేశాల ప్రకారం వీరు ఈ సరుకు అమ్ముగలరని అధికారులుభావిస్తున్నారు.

దాదాపు ఒక 47 వస్తువులకు సంబంధించి, ప్రాతిపదిక వ్యవధిని ప్రభుత్వం పొడిగించింది. ఇవుడు 1957-58 నిగూడా ఈ కాలనిర్ణయంలో చేర్చి లెక్కచేస్తారు. ఈ మార్పు పట్టి సరుకులలో పాదరసం, గాలేజ పరికరాలు, ఎక్-రేఫిలింలు, పెట్రు, ట్యూబులు, ట్రాక్టర్ స్పేర్‌పార్టులు మొదలైనవి వున్నాయి.

### కోటాతగ్గిన సామానులు

అంటిమనీ ముద్దలు, తోలుబెల్టుల సామానులు, విద్యుత్పరికరాలు, సూలు వస్త్రాలు, మొదలైన కొన్ని సరుకులకు కోటాలు తగ్గించారు. మందుల దగ్గర గూడా కొంత కోటా తగ్గింది. అయితే కొన్నిరకాల నల్ల ఔషధాలకు ఇవ్వడంవల్ల, ఈ మందుల కోటా తగ్గించిన ఫలితం కన్పించదని అధికారులు తెలియజేస్తున్నారు మెర్క్యూరిక్ క్లోరైడ్, ఫాస్ఫోరిక్ ఆసిడ్, డై-కాల్షియం ఫాస్ఫేట్లకు ఇచ్చిన కోటాలను ఉపసంహరించి వేశారు.

ఖర్జూరం, లవంగాలు, పక్కలు, కాగితం, మా యపట్టు నూలు, దారం, మొదలైన సరుకులను గురించి ప్రభుత్వం విధానం ఇంకా తేలలేదు. త్వరలోనే ప్రకటిస్తారు.

సరుకును తెప్పించుకుని స్వంతంగా వాడుకునేవారికి దాదాపు ఒక 20 సరుకులకు కొత్త లైసెన్సులు ఇవ్వడాన్ని గురించి ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఈ రకం సరుకులలో తెల్లఉక్కు, (స్టెయిన్‌లెస్ స్టీల్), వైర్ నెట్టింగ్, —ఈ సరుకు పంచదార పరిశ్రమకు (ఇస్తారు); రాగిలేకులు, ట్యూబులు (బట్టల పరిశ్రమకు ఇస్తారు); అల్యూమినియం మిశ్రధాతువులు, మరికొన్ని రసాయనాలు వున్నాయి.

పాకిస్తాన్ ఓపెన్ జనరల్ లైసెన్సును మరో మూడు నెలలపాటు పెంచారు. ఈ లైసెన్సులలో తోళ్ళు, చర్మాలు చేర్చారు.

న్యూస్‌ప్రింట్ దిగుమతుల విషయంలో పత్రికల 1957 సర్క్యులేషన్ గాక, 1958 సర్క్యులేషన్‌ను ప్రాతిపదికగా తీసుకుంటారు. ఇప్పుడు అమలులోవున్న 15% కోతను 10% కు తగ్గిస్తారు. 6 నెలలకు 20 టన్నుల న్యూస్‌ప్రింట్‌నువాడేపత్రికలనుగూడా చిన్నపత్రికలలో చేరుస్తున్నారు. పూర్వం 10 టన్నులు వాడే వాటినే చిన్నపత్రికలుగా గుర్తించారు.

భారీయంత్రాల దిగుమతి విషయం లో ప్రభుత్వ విధానం మామూలుగానే ఉంటుందని అధికారులు అంటున్నారు. అయితే ఇందులోగూడా కొన్ని చిన్న మార్పులు చేశారు. దరఖాస్తులతో పెట్టుకునే వాళ్లు, ఏ దేశంనుంచి తాము ఈ సరుకులను దిగుమతి చేసుకోవలచుకున్నదీ గూడా తెలియజేశారు.

విదేశీద్రవ్యం కొరతుల్లోనూ నిరుపయోగ దిగుమతులను బాగా తగ్గించి వేశారు. 1957 లో 1036 కోట్ల రూపాయల సరుకు దిగుమతి అయింది. కాని 1958 లో 864 కోట్ల రూపాయల సరుకు మాత్రమే దిగుమతి అయినట్లు అధికారులు తెలియజేస్తున్నారు.

దిగుమతులను తగ్గిస్తున్నందువల్ల దేశంలో పరిశ్రమలు దెబ్బతినకుండా ప్రభుత్వం జాగ్రత్తపడింది. దిగుమతులు తగ్గించిన అనంతరం పైకెట్లు, డీసెల్ ఇంజన్లు మొదలైనవాటి ఉత్పత్తి దేశంలో పెరిగింది.

## నెహ్రూకు కృశ్చేవ్ ఆహ్వానం

### అంతర్జాతీయ సమస్యలపై చర్చలకు

కైరో, ఏప్రిల్ 1: ఈ వేసవి కాలంలో మాస్కోకు రావలసిందిగా సోవియట్ ప్రధానమంత్రి శ్రీ కృశ్చేవ్ భారత ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూకు ఆహ్వానం పంపినట్లు, తూర్పు ఐరోపా రాజకీయ వర్గానికి చెందిన ఒకరు చెప్పారు.

ప్రాచ్య పాశ్చాత్య అగ్ర రాజ్యాధినేతల సమావేశం జరిగే ముందుగా, అంతర్జాతీయ సమస్యలపై శ్రీ నెహ్రూ అభిప్రాయాలను శ్రీ కృశ్చేవ్ తెలుసుకోదలచారనీ ఈయన అన్నారు.

## రాజ్‌భవన్ వార్తలు

హైదరాబాదు, ఏప్రిల్ 1: గవర్నరు భీమసేన్ సచ్చార్ నిన్న రాజ్‌భవనంవద్ద శ్రీ ఆర్. వి. రామకృష్ణం రాజు, రిటైర్డు మైసూర్ సూపరింటెండింగ్ ఇంజనీరు మహమ్మద్ ఖరతుల్లా, లోంబాయి రీజియనల్ కమిషనర్ శ్రీ హెచ్. శ. చౌదరి, కంట్రోస్ పెంటు బోర్డు మాజీ ఉపాధ్యక్షులు శ్రీ ఎ. ఆర్. గుప్తలను కలుసుకున్నారు.

గవర్నరు, శ్రీమతి లలితా సచ్చార్ మదరసా-ఎ-ఆలియా ప్రాథమిక పాఠశాలకు వెళ్ళారు.

# భోపాల్ నగరంలో మతకలహాల బీభత్సం

## ఇద్దరి మృతి: 600 మందిఅరెస్టు

### మసీదులోదాచిన ఆయుధాలజప్తు

భోపాల్, మార్చి 31: నాగపంచమి పండుగోత్సవాల సందర్భంలో ప్రారంభమైన మతకలహాలు ఇంకా తీవ్రంగానే సాగుతున్నాయి. ఇవాళటికిమూడుగోజులైంది. ఇవాళటి కలహాలలో ఇద్దరు వ్యక్తులు గాయాలవల్ల మరణించారు. ఆదివారంనుంచి ఇప్పటివరకు చాలా మంది గాయపడ్డారని వీరిలో 74 మందిని ఆస్పత్రిలో చేర్చి, మరో 150 మందికి కట్టుకట్టి పంపారని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఇవాళ చెప్పారు.

ఈరోజువరకూ మొత్తం 60 మందికి కత్తిపోట్లు తగిలాయని, 600 మందిని అరెస్టు చేయడం జరిగిందనీ, వీరిలో 90 మందికి అప్పుడే శిక్షలుకూడా పడ్డాయని ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు.

పోలీసు రక్షణ బలయాన్ని భేదించుకుని, ప్రభుత్వోద్యోగుల కాలనీపై దాడిచేయడానికి ప్రయత్నించిన సాయుధ జనసమూహంపై, ఒక పోలీసు కాన్‌స్టేబిల్ ఒకరపన కాల్పులు జరిపాడు. ఎందరు గాయపడిందీ తెలియలేదు. ప్రధాన కార్యాలయంనుంచి మరికొంత సిబ్బందిని పంపారు.

మంగళవార ప్రాంతంలో పోలీసులు మూకను చెదరగొట్టడానికి బాష్పవాయువు ప్రయోగించారు. ఇక్కడి కూడా గుంపు పోలీస్ రక్షణబలయాన్ని భేదించుకుని పోజూచించింది. ఈ సందర్భంలో పోలీసులు దాదాపు 15 మందిని అరెస్టుచేశారు. మట్టి ప్రక్కలకొన్ని ఇళ్లు సోదాచేయగా కొన్ని లాటీలు, బల్లెములు, బాకులు దొరికాయి.

రాష్ట్రీయస్వయంసేవకులాభుఉపమంత్రి శ్రీ ఎస్. ఆర్. రక్షిత్ నగర పరిస్థితిపై విధానసభలో ప్రకటనచేస్తూ, వివిధ ప్రాంతాలలో పోలీసులు జరిపిన సోదాలూలంగా ఇప్పటికి 175 మారణాయుధాలు దొరికాయనీ, ఇందులో 65 ఆయుధాలు నిన్న ఒక మసీదులో పట్టుబడ్డాయని చెప్పారు.

హరిగ్రామికవాడ చెనకాల ఉన్న పెద్దగడ్డివామిని కొందరు దుండగులు తగులబెట్టారని, నుంటలు కాలనీకి వ్యాపించకుండా అగ్నిమాపకదళం జాగ్రత్తపడ్డారని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఈ మత కలహాలను గురించి విధాన సభలో ఐదు విరామ తీర్మానాలు వచ్చాయి. రెండు సక్రమంగా లేవని సభాపతి త్రోసి పుచ్చారు. మిగతా మూడింటికి కూడా అనుమతి ఇవ్వలేదు.

# సూయజ్ వ్యవహారంలో రష్యా చేసింది నైతిక సహాయమేనని శ్రీ నాసర్

కైరో, మార్చి 30: 1956 నాటి సూయజ్ ప్రతిష్టంభనలో రష్యా తమకు నైతికంగామాత్రమే సహాయం చేసిందనీ సమిష్టి అరబ్ రిపబ్లిక్‌లో తమతో యిప్పుడు భాగస్వామిగాఉన్న ఒక్క సిరియాయే పూర్తిసహాయంచేస్తానని వాగ్దానంచేసిందనీ, అధ్యక్షుడు శ్రీ నాసర్ చెప్పారు.

అరబ్ రాష్ట్రాల్లో ఈజిప్టుకు వ్యతిరేకంగా విద్వేష ప్రచారం కొనసాగిస్తున్నందుకు, వీరు కమ్యూనిస్టులను దుయ్యబట్టారు.

ప్రజాస్వామ్య మార్గాల ద్వారా, పార్లమెంటరీయులో ఐక్యతను సాధించాలన్న శ్రీ కృశ్చేవ్ ప్రసంగాన్ని ప్రస్తావించి, నేడు ప్రజాస్వామ్యాన్ని గురించి మాట్లాడుతున్నవారు, ఆయుధ బలంతో పార్లమెంటును బద్దలుచేసి నప్పుడు 1917 లో తమదేశంలో ఏమి సంభవించిందీ జ్ఞాపకం ఉంచుకోవాలని వీరన్నారు.

అధ్యక్షుని ప్రసంగాన్ని కైరో రేడియో ప్రసారంచేసింది.

'ఇప్పుడు తమ చరిత్రను తాము రచించుకుంటున్నారు. మనపై యితరులను రెచ్చగొట్టటానికి వారివాయకుడుప్రయత్నిస్తున్నాడు. కాని ఏ విదేశీ అధ్యక్షుడైనప్పటికీ మనలను చీలదీసి, మనజాతిని వేరు చేయలేడు.

"మనము అటు పాశ్చాత్యులకు గానీ యిటు ప్రాచ్యులకుగానీ ఎవరికీ తల ఒగ్గము." అని శ్రీ నాసర్ తెలియజేశారు.

తాము క్రిందటిసంవత్సరం మాస్కో వెళ్లినప్పుడు సమిష్టి అరబ్ రిపబ్లిక్‌లో కమ్యూనిస్టులు పనిచేసుకోటానికి అనుమతించవలసినదిగా శ్రీ కృశ్చేవ్ తనను కోరారనీ, కాని తానందుకు అంగీకరించలేదనీ అధ్యక్షుడు నెల్లడించేశారు.

## అరబ్ రిపబ్లిక్, ఇరాక్ వివాదం

కైరో, మార్చి 29: వచ్చే గురువారం నాడు బీరూట్‌లో జరుగుతున్న అరబ్ లీగ్ సమావేశానికి ఇరాక్ హాజరుకాకపోతే, ఇరాక్, అరబ్ రిపబ్లిక్ మధ్య గల వివాదాలను గురించి లీగ్ చర్చించదని, యీ లీగు కార్యదర్శి ప్రకటించినట్లు ఈ పత్రిక ప్రాసింది.

## టిబెట్‌లో కల్లోలానికి కారణం

(1 వ పేజీ తరువాయి)

ఒప్పందంమీద సంతకాలు జరిగిన దగ్గర నుంచీ, చైనావారు టిబెట్టులో మతాన్ని, సంస్కృతిని, వాటికి సంబంధించిన వ్యవస్థలను పాడు చేస్తూ వచ్చారు. వీరి ఈ పనులు చూచి ప్రజలు మతోన్మత్తులై పోయారు. అందువల్లనే ఆ ఒప్పందం దాన్ని రద్దుచేసి, స్వతంత్రతాన్ని ప్రకటించారు. టిబెట్టు, టిబెట్టు వారిది. అది ఎప్పుడూ అట్లానే వుంది. మేము స్వతంత్రంగా వుంటున్నాము. ఇప్పుడు ఈ విధానాన్ని పునరితిలో కదపాలనుకుంటున్నాము. అందుకోసం అక్కడికి మాలో కొందరం గూడా బయలుదేరి వెళ్ళుదుమనని వుంది.

ఢిల్లీకి వచ్చి ప్రధాన మంత్రిని కలుసుకున్న టిబెటన్‌లలో ఖాంగ్యాగూడా ఒకరు. ఈ టిబెట్టును గూర్చి శ్రీ నెహ్రూతో ఎట్లా భావిస్తున్నది మాట్లాడుతూ "భారతీ ప్రధానికి ఈ విషయాన్ని మాచి చాలా ఆందోళన చెందుతున్నారు. టిబెట్టు ప్రజలపట్ల ఎంతో సానుభూతిని చూపించారు" అన్నారు.

ఈ వచ్చిన టిబెటన్ ప్రతినిధివర్గం లో కాలింపాంగ్‌లోని టిబెటన్ భారతీయ మహాసభ అధ్యక్షుడు, దార్జిలింగ్‌లోని బౌద్ధసంఘం అధ్యక్షుడు గూడా వున్నారు. వచ్చేలూరు రక్షణకు భారతదేశం సహాయాన్ని వీరు అర్థించారు. అంతేగాక టిబెట్టుకు స్వాతంత్ర్యరక్షణలతో ఒక ప్రతినిధి వర్గాన్ని పంపాలనిగూడా కోరారు. అంతేగాక ఐక్యరాజ్యసమితిలో ఈ వివాదాన్ని ఎత్తవలసిందిగా గూడా సూచించారు. "భారత ప్రధాని ఒక్కరే టిబెట్టును రక్షించగలరు" అని వీరు చెప్పుకున్నారు.

## డెయిలీ సంపాదకీయం

టిబెట్టులో పొగిన తిరుగుబాటును చైనా ప్రభుత్వం పూర్తిగా అణిచివేసిందని చైనా పీపుల్స్ డెయిలీ నేడు ఒక సంపాదకీయం వ్రాసింది.

మార్చి 28 న టిబెట్టు పరిస్థితినిగూర్చి శ్రీ నెహ్రూ చేసిన ప్రకటనను యీ పత్రిక మెచ్చుకున్నది.

ఇందులో ఇట్లా వుంది: చైనా అంతరంగిక వ్యవహారాలలో జోక్యం పెట్టుకోము అని భారత ప్రధాని ప్రకటించడం సబబుగా వుంది. చైనా, భారత ప్రభుత్వాలు పంచశీలను సమ్యంగా పాటిస్తాయనే మేము అనుకుంటున్నాము. టిబెట్టులో తిరుగుబాటు ఏమి, దాన్ని చైనా అణిచివేయడం ఏమి, పూర్తిగా చైనాకు సంబంధించిన సంగతులు. ఇందులో ఏ ఇతరదేశం ప్రమేయం పెట్టుకోవలసిందుకు వీలులేదు.

## కాలింపాంగ్‌ను గూర్చి పీపుల్స్ డెయిలీ

చైనా పీపుల్స్ డెయిలీ నేడు తన సంపాదకీయంలో కాలింపాంగ్‌లో టిబెట్టు అభివృద్ధి నిరోధకుల ముఠా చేరివున్నట్లు వ్రాసింది. ఉత్తరహిందూస్థానంలోవున్న పాకాలింపాంగ్‌లోచేరి యీ అభివృద్ధి నిరోధకులు సామ్రాజ్యవాదులతోను, చాంగ్‌కైషేక్ ముఠాతోను చేరి టిబెట్టులో తిరుగుబాటు, బందిపోట్లను నడిపిస్తున్నారు" అని వ్రాసింది.

టిబెట్టులో పరిస్థితులు చాలా విషమించిపోయిన తర్వాతనే చైనా ప్రభుత్వం ఈ తిరుగుబాటు వ్యవహారాన్ని గూర్చి పట్టించుకొని, దాన్ని అణిచివేసినట్టు గూడా ఈపత్రిక వ్రాసింది.

# చైనా ఆరోపణలకు భారత కమ్యూనిస్టుపార్టీ మద్దతు!

## లోక్‌సభలో గందరగోళం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1: టిబెట్ వ్యవహారాన్ని గురించి భారత కమ్యూనిస్టుపార్టీ చేసిన ప్రకటనలో కాలింపాంగ్‌కు సంబంధించిన మాటలకు అర్థం ఏమిటనీ చైనా ఆరోపణను ఆ ప్రకటనలో ఉట్టికించటంలో ఉన్న మర్యాద ఏమిటని ప్రజాసోషలిస్టు నాయకుడు శ్రీ ఆచార్య కృపలానీ ప్రశ్నించే సరికి నేటిఉదయం లోక్‌సభలో ఒకగంటసేపు మహా గల్లంతు జరిగిపోయింది.

కమ్యూనిస్టుపార్టీవారు నిన్న ఒక ప్రకటనచేస్తూ కాలింపాంగ్‌లో చీకటి కుట్రలుజరుగుతున్నాయనీ భారత ప్రభుత్వం వాటినీ గురించి విచారించి యీ కాలింపాంగ్‌లోటిబెటులోవిద్రోహం జరిపించటానికి కుట్రలు జరుగుతున్నాయని చైనా చేసిన ఆరోపణలోని నిజనిజాలను తేల్చాలని కోరారు.

రెండురోజులక్రితమే ప్రధాన మంత్రి చైనావారి యీ ఆరోపణను ఖండించి ఉన్నారు. అయినా రుప్పుడు కమ్యూనిస్టులు యీ ఆరోపణ చేయటంలో ఉన్న అర్థం ఒక్కటే అనిపిస్తున్నది. చైనావారు భారతదేశంలో యీ కుట్రల గూడు నువాశనంచేయాలని అనుకుంటే, అట్లా చేయవచ్చునని కమ్యూనిస్టులు అనుకొంటున్నట్లు చైనా, ఆ చర్యను వీరు ఆమోదిస్తారన్నట్లు అర్థం చెప్పుకోవలసి ఉంటుంది' అని శ్రీ కృపలానీ అన్నారు.

దీనితో సభలో గోల ప్రారంభమైంది. కమ్యూనిస్టు సభ్యులు కొరంతో అధిక్షేపణలు తెలియజేశారు, "ఈ రకమైన దూషణను మేము సహించియేతీరవలసిందే"ఉండదు అని ఆచార్య హీరేన్ ముఖర్జీ గట్టిగా అరిచారు. కాంగ్రెస్ సభ్యులు, ప్రజాసోషలిస్టులు, 'సిగ్గు' 'సిగ్గు' 'షేమ్' 'షేమ్' అని ఎదురుకేకలు వేశారు.

శ్రీ నెహ్రూ యీ కాలింపాంగ్ ఉదంతాన్ని తిరస్కరించి ఉన్నప్పటికీ ఢిల్లీలోని చైనా రాయబారి కార్యాలయం 'పీపుల్స్ డెయిలీ' వ్రాసిన ఒక సంపాదకీయాన్ని, పత్రికలవారికి అందజేసింది. ఇందులో కాలింపాంగ్‌కు గురించి మామూలు ప్రసక్తి ఉంది. సభలో సోషలిస్టు సభ్యులు, స్వతంత్రులూగూడా యీ రాయబారి కార్యాలయం చేసిన యీ పనిని విమర్శించారు. రాయబార మర్యాదలను చైనా రాయబారి కార్యాలయం ఉల్లంఘిస్తున్నదని వీరన్నారు. ప్రధానమంత్రి రాజధానిలో లేరు. అందువల్ల దేశీయాంగమంత్రి పండిత పంత్ విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్లు యీ తగాదాలో కల్పించుకొని అసలు పరిస్థితి ఏమిటో వివరించారు.

కాలింపాంగ్ వృత్తాంతాన్ని గూర్చి ప్రధాని చెప్పిన మాటలను యీ దేశంలో కొందరు అంగీకరించాని పోవటం ఆశ్చర్యంగా ఉందని దేశీయాంగ మంత్రి అన్నారు. మన ప్రధానమంత్రి చాలా పదినంవత్సరాలుగా చైనాతోనేం పోరాటం సాగిస్తున్నారు. ఇప్పుడు ఆయన మాటలు చైనావారికి నచ్చకపోవటం నాకు చాలా అసంతృప్తిని కలిగిస్తున్నది. బహుశా వారు శ్రీ నెహ్రూ ప్రకటనను మాన్నీఉండరు."

శ్రీమతి లక్ష్మీమీనన్ లేచి యిలా అన్నారు. "చైనా ఆరోపణను గురించి పూర్తి పరిశీలన చేయించిన మీదట నే ప్రధాన మంత్రి ఆ ప్రకటనచేశారు. ఈ పరిపాలనాంశాలను 1958 ఆగస్టులోనే చైనావారికి అందజేశాము. ఇప్పుడు చైనారాయబార కార్యాలయం, పీపుల్స్ డెయిలీ వ్యాసాన్ని ప్రచారంలోకి తీసుకొని రావటంలో దోషమేమీలేదు. కాని భారతప్రభుత్వ విధానాన్నీ కార్యకలాపాలను వివరించే అధికారం ఏ విదేశ రాయబార కార్యాలయానికీ లేదు. దానికి మేము అభ్యంతరం చెబుతున్నాము. అదిచాలా అమర్యాదకరమైన పని. ప్రధానమంత్రి నిజాయితీని మర్యాదనే శంకించటంగా ఉంది. ఇది మా మనస్సుకు ఎంతమాత్రం రావటంలేదు. (కమ్యూనిస్టు సభ్యులుమినహా మిగతా అందరూ హర్షధ్వనులు చేశారు.)

"పీపుల్స్ డెయిలీ వ్యాసంలో, భారతదేశంలో కొంతభాగాన్ని మరో దేశంమీద కుట్రలు పన్నటంకోసం ఉపయోగించుకోనిస్తున్నామని అర్థంవచ్చే మాటలు ఉన్నవి. దీనిని మేము పూర్తిగా తిరస్కరిస్తున్నాము. ప్రభుత్వం తరఫునే ఈ మాటలు చెపుతున్నాను భారతదేశంలో ఏ భాగాన్నిగానీ ఇటువంటి పనులకోసం ఎన్నడూ ఉపయోగించుకోనివ్వము. ముఖ్యంగా చైనావంటి మిత్రదేశంమీద అసలు ఉపయోగించుకోనివ్వం" అని శ్రీమతి మీనన్ అన్నారు.

లోక్ సభలో ప్రశ్నోత్తరాల సమయం పూర్తికాగానే యీ గోల ప్రారంభమైంది. స్వతంత్ర సభ్యుడైన శ్రీ ఆర్. కె. ఖాదిల్‌కర్ కమ్యూనిస్టు పార్టీ ప్రకటనను గురించి, 'పీపుల్స్ డెయిలీ' వ్యాసాన్ని గురించీ విరామ తీర్మానాన్ని ప్రతిపాదించటానికి ప్రయత్నించారు. ఈ గల్లంతును చూసి సభాపతి రేపు యీ తీర్మానం సంగతి చూస్తామన్నారు. రేపు శ్రీ నెహ్రూ రాజధానికి వస్తున్నారు. సభలో యీ గల్లంతు అణిగేలోపుగా సభాపతి శ్రీ యస్. యమ్. బెనర్జీని, ఒకరోజు పాటు సభకు హాజరుకావద్దని శాసించి బయటికి పంపించారు. శ్రీ బెనర్జీ స్వతంత్ర సభ్యుడు. సభాపతి మాట్లాడుతూ ఉంటే, యీయన తడవ తడవకు అడ్డుపడ్డారని తెలుస్తున్నది.

## కమ్యూనిస్టుపార్టీ ప్రకటన

టిబెట్టు విషయంలో భారత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని మెచ్చుకుంటూ భారత కమ్యూనిస్టు పార్టీగూడా ఒక ప్రకటన చేసింది. దేశంలో అభివృద్ధి నిరోధకుల ఒత్తిడికి ప్రభుత్వం తల ఒగ్గనందుకు తాను సంతోషిస్తున్నట్లు ఈ పార్టీ ఇందులో తెలియజేసింది.

టిబెట్టులో జరిగిన తిరుగుబాటును అభివృద్ధి నిరోధకుల తిరుగుబాటు అని, సామ్రాజ్యవాదుల అండతో ఈ అభివృద్ధి నిరోధకులు ఈ తిరుగుబాటును లేవదీశారని, ఈ సామ్రాజ్యవాదుల కుట్రను మన పొరుగుదేశం మెచ్చలేనే త్రుంచివేసినందుకు అంతా సంతోషించాలని గూడా భారత కమ్యూనిస్టు పార్టీ తన ప్రకటనలో పేర్కొన్నది.

"భారతదేశము, చైనాలు టిబెట్టుపై కుదుర్చుకున్న ఒప్పందంలో పంచశీల ప్రచురింపబడింది. ఈ ఒప్పందాన్ని బట్టి మనం మనదేశాన్ని చైనా విరోధులకు రంగభూమిగా చేసేందుకు వీలు లేదు. చైనావారి విషయంగూడా ఇంతే" అని ఇందులో ఈ పార్టీవారు వ్రాశారు.

కాలింపాంగ్‌ను గురించి చైనాచేసిన ఆరోపణను గురించి ప్రస్తావిస్తూ భారతకమ్యూనిస్టుపార్టీ ఈ ప్రకటనలో ఇట్లా అంటున్నది: కాలింపాంగ్‌లో చీకటి బేరాలు ఎన్నో సాగుతున్నట్లు అందరికీ తెలిసిన విషయమే. ఎంతోమంది విదేశీయులు, నమ్మరాని వాళ్ళు, ఆ ప్రాంతానికి రావడం, పోవడంగూడా జరుగుతూనేవుంది. ఇప్పుడు చైనా ఈ ఆరోపణ చేసిందిగనుక, రెండుదేశాల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని భారత ప్రభుత్వం కాలింపాంగ్ వ్యవహారాన్ని పరిశీలన చేయించి, నిజం ఏమిటో ప్రజలకు తెలియజెప్పాలి.

"దేశంలో ప్రజాసోషలిస్టుపార్టీ, జనసంఘం మొదలైన అభివృద్ధి నిరోధక పక్షాలు చైనా మీద ప్రజలలో కోపాన్ని రెచ్చగొట్టడానికి ప్రయత్నం చేస్తున్నాయి. ఈ స్వాతంత్ర్యయోధులు, ప్రజాస్వామిక శక్తులు, అమెరికా పాకిస్తాన్ సైనిక సంధి జరిగినప్పుడు మౌనవ్రతం పట్టారు. ఇప్పుడు భారతదేశం చైనాలమధ్య విరోధాన్ని రేకెత్తించానికి వీరు ప్రయత్నిస్తున్నారు. వీరి ఈ ప్రయత్నం అమెరికా సామ్రాజ్యవాదానికి మరికొంతకాలం మేతవేసిన వాళ్లవుతున్నారే గాని, మరేమీ కావడంలేదు."

# కాశ్మీర్ లోయలో భారత సరిహద్దుపై పాక్ కాల్పులు

## ఆత్మరక్షణకు భారత సైన్యం ఎదురుకాల్పులు

జమ్ము, మార్చి 31: కాశ్మీర్ లోయలో భారత సరిహద్దు కాపలా స్థావరాలపై పాకిస్తాన్ సేనలు మార్చి 25, 26 తేదీలలో కాల్పులు జరిపినట్లు ఇక్కడికి వార్తలు అందాయి.

యుద్ధవిరమణ సంధిని ఉల్లంఘించి పాకిస్తానీలు జరిపిన ఈ కాల్పుల సంగతి, ఐక్యరాజ్యసమితి పర్యవేక్షక బృందానికి ఫిర్యాదు చేయడమైంది.

మార్చి 25 న ఈ కాల్పులు అరగంట సేపు సాగాయట. ఆత్మరక్షణకోసం సరిహద్దున ఉన్న భారత కాపలాదళాలు ఎదురు కాల్పులు జరిపాయట.

ఆ మరునాడు పాకిస్తానీ సేనలు భారత భూభాగంపై దురాక్రమణ జరిపి, స్టెన్ తుపాకులతో రైఫుళ్ళతో భారతసేన కాపలా స్థావరాలపై కాల్పులు సాగించాయనీ చెబాంబులుగూడా, ప్రయోగించాయని ఈ వార్తలనుబట్టి తెలుస్తోంది.

ఇది ఇక్కడికి 45 మైళ్ళ దూరంలో జరిగింది. భారత సరిహద్దు పోలీసులకు, ఖాళీకూటా లక్షేకం పట్టుబడ్డాయట. పాకిస్తానీలు 2 మిల్లిమీటర్ల తుపాకులను 303 రైఫుళ్లనుకూడా ఉపయోగిస్తున్నట్లు ఈ ఖాళీ తూటాలనుబట్టి బయటపడింది. భారత సరిహద్దుదళాలు ఆరోజున ఎదురుకాల్పులు జరపలేదు.

మార్చి 25-26 అర్ధరాత్రి పూంచ్ ప్రాంతంలో టెలిఫోన్ తీగలనుకూడా తెంచారు. దాదాపు 20 గజాల తీగను తస్కరించుకొనిపోయినట్లు ఆ మరునాడు భారతీయ లైన్‌మన్లు కనుక్కొన్నారు. మూడుబాంబులుకూడా వీరికి కన్పించాయట. పిటిమీద పాకిస్తాన్ గుర్తులున్నాయి.

### తూర్పు సరిహద్దున యథాప్రకారం కాల్పులు

కరీంగంజ్, మార్చి 3: అస్సాంలో కరీంగంజ్ ప్రాంతంలో పాకిస్తానీలు యథాప్రకారం కాల్పులు సాగిస్తూనే ఉన్నారు. బారాపుంజ్-మహిసాసర్ ప్రాంతంలో ఈ కాల్పులమూలంగా కొన్నిగ్రామాలు ఖాళీచేయవలసి వచ్చిందని ఇవాళ అధికారులద్వారా తెలిసింది.

కాల్పులు జరుగుతున్న ప్రాంతంలో పర్యటించివచ్చిన ముగ్గురు పార్లమెంటు సభ్యులు—శ్రీయుతులు సురేశ్ చంద్ర దేవ్, ద్వారాకానాథ్ తివారి, నిబరణ్ చంద్రలాస్కార్, ఆ ప్రాంతంలో పాకిస్తానీలు తెరపిలేకుండా, అవాంతరాలు గుండ్లవర్షం గురిపిస్తున్నారు. ప్రజలు భయభ్రాంతులై ఉన్నారని నిత్యజీవితం సాగడం కష్టంగా ఉందని చెప్పారు.

## బెంగాల్ సరిహద్దున

బెంగాల్ పాకిస్తాన్ సరిహద్దున భారత గ్రామమైన నాందియా గ్రామానికి ఎదురుగా అనేకరకందకాలు త్రవ్వినట్లు, కలకత్తాలోని పోలీస్ ప్రధాన కార్యాలయానికి వార్తలు అందాయి. పాకిస్తాన్ సైనిక సన్నాహాలు మహా జోరుగా ఉన్నట్టుకూడా ఈ వార్తల వల్ల తెలిసింది.

## మందులకు హైదరాబాదు

### శ్రీ జె. వి. నర్సింగరావుకు తమాదార్లశాఖ

హైదరాబాదు, ఏప్రిల్ 1: ఇంతవరకు శ్రీ కొండా వెంకటరంగారెడ్డి నిర్వహించిన హోం (అంతరంగిక) శాఖను ఇప్పుడు శ్రీ మందులల నరసింగరావుకు అప్పగిస్తున్నారు.

శ్రీ రంగారెడ్డిగారికి రెవెన్యూశాఖ అప్పగించబడినందున మందులల నరసింగరావుకు ఈ హోంశాఖను తేటాయిస్తున్నారు.

ఇంతవరకు శ్రీ నరసింగరావు నిర్వహిస్తూవుండిన భవనాలు, రహదారులశాఖ శ్రీ కె. వి. నరసింగరావుకు అప్పగించబడుతుంది. శ్రీ కె. వి. నరసింగరావుకు ఇదివరకే నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖలు వున్నవి. దీనితో పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటుకు పూర్తిగా ఒక రెండు మంత్రి వుండటం తటస్థిస్తోంది. ఇవ్వాళో రేపో ఈ విధంగా అధికార ప్రకటన కాగలదు.

## వనస్పతినూనె వాడకం

### గుండెజబ్బులు రావచ్చని మంత్రి జవాబు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1: వనస్పతి నూనెల (హైడ్రో జనేటెడ్) వాడకంవల్ల, కొవ్వు మాంసాల తినటంవల్ల, రక్త ప్రవాహంలో కొవ్వు పెరుగుదల అధికమై అతరోస్క్లెరోసిస్, యింకా యితరమైన గుండె జబ్

# క్రీడారంగం

## ఇన్నింగ్స్ తేడాతో వెస్టిండీస్ గెలుపు

### లాహోర్ టెస్ట్ ఫలితం:

### రామధీన్ గిబ్స్ బౌలింగ్ ప్రతిభ

లాహోర్, మార్చి 31: వెస్టిండీస్‌కు, పాకిస్తాన్‌కు జరిగిన మూడవ టెస్టులో వెస్టిండీస్ ఒక ఇన్నింగ్స్ 156 పరుగులతో పాకిస్తాన్‌ను ఓడించింది.

రెండవ ఇన్నింగ్సులో పాకిస్తాన్ ఆటగాడు 104 పరుగులు మాత్రం చేసి అంతా 'అవుటు' అయినారు. ఆట పూర్తి అయ్యే సరికి స్కోరు యిలా విధంగా ఉంది.

వెస్టిండీస్ 469,
పాకిస్తాన్ మొదటి ఇన్నింగ్స్ 209,
రెండవ ఇన్నింగ్స్ 104.

మొదటి ఇన్నింగ్సులో పాకిస్తానీయులు వెస్టిండీస్ పరుగుల్లో సగం గూడా పరుగులు రానందువల్ల ఆ వెంటనే తిరిగి బాటు చేయవలసివచ్చింది.

రెండవ ఇన్నింగ్సులో కూడా వీరు తగినన్ని పరుగులుచేయలేక పోవటంవల్ల ఒక ఇన్నింగ్స్ 156 పరుగులతో ఓడిపోయారు.

లాహోరు పిచ్చు, కరాచీ ఢాకా పిచ్చుల లాగా బాటింగ్ పిచ్చే కాదు. ఇక్కడి పిచ్చ్ పిచ్చే ఇటువంటి పిచ్చే మొదటి ఆటగాళ్లకు శక్తిసామర్థ్యాలు కల్గి ఆడుతాయని క్రికెట్ క్రీడాభిజ్ఞులు అంటారు. అట్లాగే యీ పిచ్చే మీద పాకిస్తాను తగినన్ని పరుగులు చేయలేక పోవటం పరిగడా ఇవాళ 4గం నిమిషాలలో 7 వికెట్లను కోల్పోయింది.

వెస్టిండీస్ ఆటగాళ్ళలో గిబ్స్, రామధీన్‌లు, బౌలింగ్‌లో తమ విక్రమాన్ని ప్రదర్శించి పాకిస్తాన్ ఆటగాళ్ళను దెబ్బకు ఒక్కణ్ణి చొప్పున పడగొట్టారు. పాకిస్తాన్ ఆటగాళ్లలో ప్రసిద్ధులైన వజీర్ మహమ్మద్, షుజా ఉద్దీన్, వాలిస్ మధ్వాన్‌లకు రెండు పరుగులు మాత్రం యిచ్చి రామధీన్ అవుటుచేశాడు. ఉస్తాద్ మహమ్మద్‌ను గూడా ఇతనే అవుటుచేశాడు.

ఈ టెస్టు ప్రారంభం అయినప్పటి నుంచి వెస్టు ఇండీస్ జట్టు, ఆటలో అపర్వ విక్రమాన్ని ప్రదర్శించారు. స్క్రిప్చర్, అలెగ్జాండర్, కన్హాయికి వికెట్ కీపింగ్ అప్పగించి తాను ఫీల్డులోకి వచ్చి బ్రహ్మాండంగా ఫీల్డుచేస్తూడు బంతులు పట్టుకొన్నాడు.

నిన్న మొన్న జరిగిన ఆటలో అట్కిన్‌సన్ మూడు వికెట్లు పడగొటాడు. ఇవాళ రామధీన్, గిబ్స్ కొనల పనిని పూర్తి చేశారు. 18.5 ఓవర్లలో మిగిలిన 7 వికెట్లను పడగొట్టారు.

రామధీన్ 25 పరుగులకు 4 వికెట్లు 10 ఓవర్లలో తీసుకొన్నారు. గిబ్స్ 9.5 ఓవర్లలో మూడు వికెట్లు పడగొట్టి 14 పరుగులు యిచ్చారు.

వెస్టు ఇండీసు జట్టు లేపు కరాచీకి బయలుదేరి వెళ్లుతున్నారు. అక్కడినుంచి బొంబాయివచ్చి బొంబాయినుంచి లండన్‌కు ఓడలో వెళ్ళిపోతారు.

స్కోరు వివరాలు:

వెస్టు ఇండీస్ మొదటిఇన్నింగ్స్ 469—
పాకిస్తాన్ మొదటి ఇన్నింగ్స్ 209—
పాకిస్తాన్ రెండవ ఇన్నింగ్స్:

| | |
|---|---|
| విజాత్ బట్ | 2 |
| ఇంతియాజ్ అహమ్మద్ | 1 |
| పయ్యాద్ అహమ్మద్ | 33 |
| వకార్ హసన్ | 28 |
| వాలిస్ మధ్వాన్ | 9 |
| వజీర్ మహమ్మద్ | 0 |
| షుజా ఉద్దీన్ | 0 |
| ముస్తాక్ మహమ్మద్ | 14 |
| వజీముల్ గనీ (నాట్ అవుట్) | 6 |
| మహమ్మద్ హుస్సేన్ | 1 |
| ఎస్ట్రాలు | 6 |
| మొత్తం | 104 |

కరాచీ ఢాకా టెస్టులలో పాకిస్తాన్ గెలిచిఉన్నందువల్ల రబ్బర్ వారికి దక్కింది.

## అంతరరైల్వే క్రికెట్ టూర్నమెంటు

### ఫైనల్స్‌లో ఉత్తరరైల్వే గెలిచే అవకాశం

ఢిల్లీ, మార్చి 31: అంతర రైల్వే క్రికెట్ టూర్నమెంటులో ఫైనల్స్ ఆటలో ఉత్తర రైల్వేవారు మొదటి ఇన్నింగ్సులో నాలుగు వికెట్లకు 370 పరుగులుచేసి విజయానికి కనుచూపు మేరలోకి చేరుకున్నారు.

వీరి ప్రతిద్వంద్వియైన తూర్పురైల్వే వారు మొదటి ఇన్నింగ్సులో 160 పరుగులుమాత్రం చేశారు.

ఉత్తరరైల్వే ఆటగాళ్ళలో మోహన్‌లాల్ మదన్ మెహ్రాలు రేస వికెట్ ఆటలో 119 పరుగులు చేసి తమ జట్టును పైకి తీసుకునిపోయారు. ఇంకా ఆరు వికెట్ల ఆట ఉంది.

## హైద్రాబాద్ గ్రాస్ హాపర్స్ విజయం

మూనూర్, మార్చి 30: మూనూరు లైబ్రరీ ఫుట్‌బాల్ టూర్నమెంటులో నిన్న హైద్రాబాద్ గ్రాస్‌హాపర్స్ ఫుట్‌బాల్ క్లబ్బుకు హైద్రాబాద్ స్పోర్టింగ్ క్లబ్బుకు క్వార్టర్ ఫైనల్ ఆట జరిగింది. ఇందులో స్పోర్టింగ్ క్లబ్బు గ్రాస్‌హాపర్స్ 3-1 గోలులతో ఓడించారు. రెండు హైద్రాబాద్ జట్ల మధ్య నడిచిన యీ ఆట దర్శనీయంగాను ఉత్సాహకరంగాను ఉంది. ఈ రెండు జట్లలోను స్పోర్టింగ్ క్లబ్బు వారు కొంచెం వెయ్యితిరిగిన జట్టు. వారి ఫార్వర్డ్లు హామీదు, ఖుర్షీదు, ఖయూమ్‌లు బాగానూడా ఆడారు. కాని గ్రాస్ హాపర్స్ గోల్ కీపరు హృదయవాధం, వారి ఆటలు సాగనీయలేదు. హృదయవాధం అంటూ లేకపోతే గ్రాస్‌హాపర్లు ఓడిపోయి ఉండేవారు.

గ్రాస్‌హాపర్ల ఔట్ సైడ్ రైయిట్ ఆరోగ్యస్వామి మొదటిగోలు కొట్టారు. ఆయనకే స్పోర్టింగ్‌క్లబ్బు సెంటర్ ఫార్వర్డు అయ్యూబ్ అతిదూరాన కొట్టి నేరుగా గ్రాస్‌హాపర్లమీద ఒకగోలు కొట్టి పెగోలును రద్దుచేశారు. పిమ్మట గ్రాస్‌హాపర్ల ఔట్ సైడ్ రైటు అంజయ్య, స్పోర్టింగ్‌క్లబ్బుకు రెండవ గోలునుకొట్టి ఆట గెలిపించాడు.

## పాలఘాటు ఫుట్‌బాల్ టూర్నమెంటు

పాలఘాటు, మార్చి 31: పాలఘాట్ ఫుట్‌బాల్ టోర్నమెంటులో తిరుచి దక్షిణరైల్వే జట్టు, పాలఘాట్ రెడ్ స్టార్ క్లబ్బు జట్టును 3-2 గోలులతో ఓడించింది.

డైనమోస్ జట్టు కన్నూర్ జంఖానా జట్ల మధ్యగూడా నేడు ఆట జరిగింది. ఇందులోకన్నూర్ జట్టును డైనమోస్ 1-0 గోలుతో ఓడించారు.

## కోలారు జిల్లా ఫుట్‌బాల్ జట్టు గెలుపు

కోలార్, మార్చి 31: కోలార్ గోల్డ్ ఫీల్డ్ మెమోరియల్ ఫుట్‌బాల్ టూర్నమెంటులో కన్నడూర్ బ్రదర్స్ క్లబ్బును కోలార్ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ జట్టు 5-4 గోలులతో ఓడించింది.

## సర్టిఫికెట్స్‌లో ఉదయకుమార్ గెలుపు

లండన్, మార్చి 31: పర్లిహాస్టుకోర్టులో జరిగిన టెన్నిస్ ఛాంపియన్‌షిప్పు ఆటలో కె. లవరాన్ (స్పెయిన్)ను భారతీయుడు ఆటగాడు ఉదయకుమార్ 6-3, 6-1 లతో ఓడించారు.

## క్వార్టర్ ఫైనల్స్‌లో అప్పారావు

మద్రాస్, ఏప్రిల్ 1: మద్రాస్ జింఖానా క్లబ్బు ఓపెన్ టెన్నిస్ టూర్నమెంటులో యమ్. వి. జి. అప్పారావు, యస్. శ్రీనివాసన్‌లు సింగిల్స్ క్వార్టర్ ఫైనల్‌లో ప్రవేశించారు.

అప్పారావు యివాళ జరిగిన ఆటలో రామమోహన్‌ను ఓడించారు.

సింగిల్స్ ఆటలో అప్పారావు, రామమోహన్‌తోను శ్రీనివాసన్, బాలకృష్ణన్‌తోను, విష్ణుమోహన్ ప్రభాకర్‌తోను, చిరంజీవ. యస్. కృష్ణస్వామితోను, పి. యస్. కేసాద్రి రవిచంద్రతోను ఆడి గెల్చారు.

## ఒక్క సెట్టులో 36 ఆటలు

మాంటిగోబే బ్రెజిలియా, మార్చి 30: కరేబియన్‌లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్పు ఆటల్లో బ్రెజిలియన్ జట్టు గాడు లూయీఅయలాకు ఈ జట్టు ఆటగాడు బరోస్లాన్ డ్రాబ్స్కీకి బ్రహ్మాండమైన ఆట నడిచింది. ఈ యిద్దరూ ఆడిన మొదటిసెట్టు ఆట ఖలితటు తేలటానికి 36 ఆటలు ఆటలు ఆడవలసివచ్చింది. గంటా 24 నిమిషాలు యీ ఆటలు సాగాయి. ఇందులో యీ సెట్టును అయలా 19-17 తో గెలిచారు. ఆ తరువాత ఆటలనుకూడా ఆయనే 10-8; 6-3 లతో గెల్చుకొన్నారు.

## క్యారవ్ సింగిల్స్ పరమశివం గెలుపు

మద్రాసు, మార్చి 31: మద్రాసు రాష్ట్ర కారవ్స్ ఛాంపియన్‌షిప్పు ఆటల్లో కె. పరమశివం ఏ. స్టీఫెన్‌ను ఓడించి సింగిల్స్ ఛాంపియన్‌గా నిలిచారు.

డబుల్సు ఆటల్లో విజయపూరీ, ఆర్. ఏ. చిట్టి (బొంబాయి) లు రామచంద్రరావు, పరమశివంలను ఓడించారు.

ఆటలు పూర్తిఅయిన తరువాత శ్రీ సత్రసాలవంశ్రాంఆటగాళ్ళకుఅతిథులకు సత్కారం చెప్పారు. స్టేడియమ్ ప్రధానోద్యోగి శ్రీ జె. వి. పచ్చిదానందరావు బహుమతులు పంచిపెట్టారు. శ్రీ బంగారుశాబు వందన సమర్పణ చేశారు.

## ప్రపంచ టేబుల్ టెన్నిస్ పోటీలు

### సెమీఫైనల్స్‌లో మూడు ఆసియాజట్లు

డార్ట్‌ముండ్‌మండ్, మార్చి 31: ప్రపంచ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్పు పోటీలలో సెమీఫైనల్స్‌లోకి వచ్చిన మొత్తం నాలుగు (పురుషులు) జట్లలో మూడు ఆసియా జట్లు ఉన్నాయి. ఐరోపాజట్లలో ఒక్క హంగరీమాత్రం యీ ఆటల్లోకి రాగలిగింది.

స్త్రీలజట్లలో ఫైనల్స్‌లోకివచ్చిన జట్లుగూడా ఆసియాజట్లే.

రెండు సెమీఫైనల్స్ (పురుషులు) ఆటల్లో జపాన్, హంగరీలతో జపాన్ ఆడుతుంది.

స్త్రీలజట్లలో జపాన్‌జట్టు, చైనా, కొరియాజట్లతో ఫైనల్స్ ఆట ఆడుతుంది.

### వియత్నామ్ జపాన్‌ల తగాదా

ఇవాళ ఆటల్లో జపాన్ వియత్నామ్‌లకు ఒకపాయింటు విషయంలో తగాదావచ్చింది. అంపైర్ యిచ్చిన తీర్పును ఛాంపియన్‌షిప్పు రిఫరీ ద్రోహి బయగా వియత్నామ్ ఆటగాడు, "నేను ఆటల్లోంచి వెళ్లిపోతాను" అని నిష్కర్షగా చెప్పివేశారు. అప్పుడు అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ విక్టర్ మాంటేగ్ (బ్రిటన్) కల్పించుకొని అంపైర్‌కు వియత్నామ్ ఆటగానికి అనుకూలంగా తగాదాను పరిష్కారంచేశారు. దీని మూలంగా 45 నిమిషాలపాటు ఆట స్తంభించిపోయింది. ఈ తగాదా, జపాన్ ఆటగాడు ఇషీరో ఓగిమూరాకు, వియత్నాం ఆటగాడు లేవాన్‌తీన్‌కుమధ్య వచ్చింది. ఇందులో జపాన్ ఆటగాడు ఇంతవరకు రెండు సార్లు ప్రపంచ ఛాంపియన్‌గా పేరుపొందాడు.

### టేబుల్ టెన్నిస్ పోటీలలో ఆసియా దేశాల ఆధిక్యం

డార్ట్‌ముండ్, మార్చి 30: ప్రపంచ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్పులో స్వేత్లింగ్‌కప్ పురుషుల పోటీలలో సెమీఫైనల్ రౌండు చేరుకొన్న నాలుగు దేశాలలో మూడు ఆసియా దేశాలు, అవి జపాన్, వియత్నాం, చైనాదేశాలు. నాలుగవదేశం హంగేరి.

జపాన్ క్రిందటి ఏడాది స్వేత్లింగ్‌కప్‌ను, కార్బిలన్ కప్‌నుకూడా గెలుపొందినది.

కార్బిలన్‌కప్ స్త్రీల పోటీలలో ఫైనల్ రౌండు చేరుకొన్న మూడు కూడా ఆసియా దేశాలే. అవి జపాన్, చైనా, కొరియా దేశాలు. ఈ మూడు దేశాల జట్లకు ఒండొంటితో పోటీ జరుగుతుంది.

స్వేత్లింగ్‌కప్ సెమీఫైనల్స్‌లో జపాన్, వియత్నాంలకు; చైనా, హంగేరిలకు పోటీలు జరుగుతాయి.

1949 లో చైనా సైన్యాలకు చిక్కి పారిపోయిన కోమింటాంగ్ దళాలలో యింకా కొందరు అక్కడక్కడ ఉండిపోయారు.

ఈ కోమింటాంగ్ సైనికులు, వందో, రెండువందలమందో కలిసి జట్టు జట్టుగా 'వా' రాష్ట్రంలోని అరణ్యాల్లోకి ప్రవేశిస్తూ అంతరబాంతరల్లోఉన్న గ్రామాలమీదపడి ధాన్యాన్ని కొల్లగొట్టుకు పోతూవచ్చారు. ఈ కొల్లరంభిలో యిలాంటి సంఘటనలు రెండు జరిగాయని అధికార వర్గాలవారు తెలియజేశారు. కోమింటాంగ్ వారిలో చాలామంది చనిపోయారనీ, బర్మా సైన్యాలు యింకా దాడిసాగిస్తూనే ఉన్నాయనీగూడా యీ వర్గాలు వెల్లడి చేశారు.

కోమింటాంగ్ స్థావరాలమీద దెబ్బ తీయటంలో బర్మా యుద్ధవిమానాలు, వాంపైరీ విమానాలకు పాయవరుగుతున్నాయి. బర్మాసైన్యాలకు కావలసిన సప్లయిలను విమానాలు జారవిడుస్తున్నాయి.

కోమింటాంగ్ సైనికులు, 1949లో బర్మాలో ప్రవేశించి లగాయతు గెరిల్లా యుద్ధం సాగిస్తున్నారు. బర్మా సైన్యం లొంగదీసి వీరిమీద దాడిచేసినప్పుడు, కోమింటాంగ్ సైనికులు ముక్కలుముక్కలుగా బర్మా సైన్యానికి లొంగిపోయారు" అని ప్రభుత్వవర్గాలు ప్రకటించారు.

## అణ్వస్త్ర నిషేధం

### బ్రిటన్‌లో ప్రదర్శనలు

లండన్, మార్చి 30: 'ఉదజని బాంబును నిషేధించాలి' అని నినాదాలు చేస్తూ అనేక వేలమంది పురుషులు, స్త్రీలు, పిల్లలు నేడు క్రెఫాల్టర్ స్క్వేర్ వద్దకు చేరుకొన్నారు. వీరు 56 మైళ్ళు నడిచివచ్చారు.

యాత్రానంతరం లండన్ నగరంలో ఇంత భారీఎత్తున ప్రదర్శనలు జరుగలేదు.

వీరు ఆల్డర్ మాస్టన్ వద్దగల అణ్వస్త్ర నిర్మాణకేంద్రంనుంచి క్రిందటి శుక్రవారంనాడు బయలుదేరారు.

నేటికి అక్కడికి చేరుకునేసరికి వీరి సంఖ్య 9 వేలకు పెరిగింది.

ఇందులో చాలామంది విద్యార్థులు గూడా ఉన్నారు.

## మధ్యాఫ్రికా ప్రధాని విమానానికి ప్రమాదం

బుంగూ (మధ్యాఫ్రికా రిపబ్లిక్), మార్చి 30: మధ్యాఫ్రికా రిపబ్లిక్ ప్రధాని శ్రీ బర్తలెమో బాగోండా ప్రభృతులతో ప్రయాణం చేస్తున్న ఒక విమానం, యిక్కడికి పశ్చిమంగా 56 మైళ్ల దూరంలో కూలిపోయిందని యిక్కడికి అందిన వార్తలమీద పట్టి తెలియవచ్చింది.

ఈ ప్రమాదంలో వారికి బయటపడ్డవారు ఎవరైనా ఉండటానికి అవకాశం లేదని బెజ్జవిల్లోని కాంగో రిపబ్లిక్ అధికారులు చెప్పారు.

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, 5 & 7 Thambu Chetty Street. Editor S. Sambhu Prasad.

## జాతీయ చైనా సైనికులపై బర్మా దళాల దాడి

రంగూన్, మార్చి 30: ఉత్తర బర్మాలోని 'వా' రాష్ట్రంలో దొంగచాటుగా ప్రవేశించిన మూడువేలమంది కోమింటాంగ్ సైన్యాలపై బర్మాసైన్యం దాడిచేసింది. బర్మా సైన్యానికి వైమానికదళంగూడా అండగావుంది.

## ఇటలీకి అమెరికా చోదితాస్త్రాలు

వాషింగ్టన్, మార్చి 30: ఇటలీ సైన్యాలకు మధ్యరకపు స్వయంచోదితాస్త్రాలను సప్లయి చేయటానికి అమెరికా ఇటలీలక్ష్య ఒప్పందంక్రింద తీర్మానం ప్రకటించింది.

అమెరికా స్వయం చోదితాస్త్రాలను ఇటలీకి అంగీకరించిన యూరోపియన్ దేశాల్లో ఇటలీయే మొదటిది.

కళాక్షేత్ర వారి నృత్యనాటక ప్రదర్శనము
'ఉషాపరిణయము' (తెలుగు)
గురువారం ఏప్రిల్ 9 వ తేది సాయి 5-30 కి
రసిక రంజని సభ హాలు,
మైలాపూరు, మద్రాసు-4.
రేట్లు: రు. 10, 5, 2, 1. మొదటి రెండు తరగతులకు అడ్వాన్సు బుకింగు వారి యీ క్రింది స్థలాలలో గలదు. ఆర్. ఆర్. పథి, మైలాపూరు ఫోన్: 71767, జి. ఎం. బి. ఏ. జాన్సిటాకీస్, ఫోన్: 21654, జి. కె. పేల్, మౌంట్‌రోడ్ ఫోన్: 86611, మద్రాసు సాంస్కృతిక సంఘం ఫోన్: 72342 కళాక్షేత్ర, అడయారు ఫోన్: 71336.